ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## మరో 4 రోజులు వర్షాలు



● 2లో

గురువారం 16 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 56 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ధాన్యం కొనుగోళ్లు, రైతు రుణమాఫీపై

# సీఎం రివ్యూ

**హైదరాబాద్, మే15 (అక్షరం న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సచివాలయంలో పలు అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశం ఇటు ప్రభుత్వ, అటు కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సంబంధిత మంత్రులు లేకుండానే వారి శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష జరపడం పట్ల కాంగ్రెస్ ముఖ్యనేతలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రులను సమీక్షకు పిలవలేదా? పిలిచినా రాలేదా? అని కాంగ్రెస్ వర్గాలు చర్చించుంటున్నాయి. రాష్ట్రంలో రైతురుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల అంశంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు లేకుండానే అధికారులతో సమీక్షించిన సీఎం వారికి పలు ఆదేశాలు సైతం జారీచేశారు. గతంలో కూడా రెండు పర్యాయాలు మంత్రి తుమ్మల లేకుండానే వ్యవసాయశాఖపై సీఎం సమీక్షించారు. మలాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న తుమ్మల లేకుండానే గతంలో అక్కడి పరిస్థితిపై రివ్యూ చేశారని, దుమ్ముగూడెంపై కూడా మంత్రి లేకుండానే సమీక్షించారని ఆయన అనుచరులు మండిపడుతున్నారు.

తాజాగా మరోసారి తుమ్మల లేకుండానే వ్యవసాయ శాఖపై సమీక్షించడం అనేక సందేహాలకు తావిస్తున్నది. ఇదిలాఉండగా డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థికశాఖ

➤ మిగతా 2లో..



## నేడు రాష్ట్రవ్యాప్త

# నిరసన

-బీఆర్ఎస్ శ్రేణులకు అధినేత కేసీఆర్ పిలుపు
-కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా వడ్లు
-కొనకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం
-రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కి రైతన్న నిరసన
-భరోసాగా నిలవాలని కేసీఆర్ నిర్ణయం
-బోనస్‌పై నాలుక మర్లేసిన సర్కార్
-సన్నవడ్లకే బోనస్ అంటూ కొత్త పల్లవి
-ఇంతకుమించి వంచన ఉండదని ఫైర్

● 2లో



# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

-అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు కావాలి-మెగా డీఎస్సీని కాంగ్రెస్ దగా డీఎస్సీ చేసింది
-జాబ్ క్యాలెండర్‌పై ఇప్పటికీ తేల్చలే -టెట్‌కు ఫీజు లేదని చెప్పి 2వేలు వసూలు
-కల్లబొల్లిమాటలతో కాంగ్రెస్ మోసం-యువత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
-గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



● 2లో

## 'హిందూ-ముస్లిం' అని

# విడదీయను..

-అలా చేస్తే రాజకీయాలకు అర్హుడినే కాదు!
-మా ఇంట్లో ఈద్ జరిపేవాళ్లం.. ఆ రోజు పొరుగున ఉండే ముస్లింలే అన్నం పెట్టేవారు
-'గోద్రా' తర్వాత నా ప్రతిష్ఠను దెబ్బతీశారు
-ప్రతిపక్షాలు పూర్తిగా విఫలం.. ఇక పాలనలో ఎలా సక్సెస్ అవుతారు: మోదీ



● 2లో


## ఇండియాలో కొత్త కోవిడ్

# వేరియంట్

న్యూఢిల్లీ: భారత్‌లో కొత్త కోవిడ్ వేరియంటు ప్రబలుతున్నాయి. మ్యుటేషన్లతో ఆ వేరియంట్లు వ్యాపిస్తున్నాయి. వాటిని సంయుక్తంగా ఫ్లిర్ట్ అని పిలుస్తున్నారు. ఓ మీడియా కథనం ప్రకారం ఇటీల అమెరికా కోవిడ్ కేసుల సంఖ్య పెరగడానికి ఆ ఫ్లిర్ట్ వేరియంట్లే కారణమని తెలుస్తోంది. కొత్త వేరియంట్లలో కేపీ.2, కేపీ1.1, ఎఫ్ఎల్ఐఆర్‌టీ ఉన్నాయి. మ్యుటేషన్ల నుంచి వచ్చిన పదాలతో ఈ వేరియంట్లకు నామకరణం చేశారు. జేఎన్.1 వేరియంట్ నుంచి ఈ కొత్త వేరియంట్ల మ్యుటేషన్ అయినట్లు తెలుస్తోంది.

కేపీ.2 వేరియంట్ ఏంటో తెలుసుకుందాం. ఇది ఒమిక్రాన్ జేఎన్.1 వేరియంట్ నుంచే పుట్టింది. ఇక జేఎన్.1 కేసుల సంఖ్యను ఈ కొత్త వైరస్ దాటేస్తున్నది. అమెరికా, కెనడా దేశాల్లో కేపీ.2 వేరియంట్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. ఫ్లిర్ట్ కేసులు కూడా అమెరికాలో శరవేగంగా వ్యాపిస్తున్నాయి. వీటినే ఇండియాలో కూడా డిటెక్ట్ చేశారు. మహారాష్ట్రలోనే కేపీ.2కు చెందిన 91 కొత్త కేసులను గుర్తించారు. కర్నాటకలో కూడా ఈ కేసుల వల్ల ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది.ఏప్రిల్ నెలలో ఈ వేరియంట్ చాలా డామినాంట్‌గా ఉన్నది. జనవరిలో తొలిసారి ఈ కేసుకు చెందిన ఆనవాళ్లు గుర్తించారు. థానే, సోలాపూర్, పూణె, అమరావతి, నాసిక్, అహ్మద్‌నగర్, ఔరంగబాద్, లాతూర్, సంఘలియోన్

➤ మిగతా 2లో..



# రుణమాఫీకి కార్పొరేషన్

విధానాలు, ప్రణాళికలు రూపొందించండి
వానకాలంలోగా ధాన్యం కొనుగోళ్లు
విభజన అంశాలపై పూర్తి నివేదికివ్వండి
జూన్ 2 తరువాత ఏపీకి కేటాయించిన
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

● 2లో



# ధాన్యం కొనుగోళ్లు, రైతు రుణమాఫీపై సీఎం రివ్యూ

మంత్రి భట్టి విక్రమార్క లేకుండానే రైతురుణమాఫీ అంశంపై కూడా సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించడం చర్చనీయాంశంగా మారింది. రైతురుణమాఫీ చేయాలంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాల వివరాలు తదితర అంశాలపై ఆర్థికశాఖతో చర్చించాల్సి ఉంటుంది. అయితే ఆ శాఖ మంత్రి భట్టి లేకుండానే సంబంధిత అధికారులతో సీఎం రేవంత్ సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ సమీక్షలకు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి హాజరు కావడం గమనార్హం. దీనిపై ఇప్పుడు ప్రభుత్వ, కాంగ్రెస్ వర్గాల్లో చర్చకొనసాగుతున్నది.

సమాచారం లేకుండానే క్యాబినెట్ !

మరోవైపు కనీస సమాచారం ఇవ్వకుండానే 18వ తేదీన క్యాబినెట్ సమావేశం ఏర్పాటుచేశారని పలువురు మంత్రులు సైతం కినుక వహించినట్టు తెలుస్తున్నది. తమను సంప్రదించకుండానే తేదీ నిర్ణయించడంపై పలువురు మంత్రులు తమ అనుచరుల ముందు మండిపడుతున్నట్టు తెలుస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం పలువురు మంత్రులు వ్యక్తిగతంగా వివిధ కార్యక్రమాలను నిర్ణయించుకున్నారు. కొందరు పొరుగు రాష్ట్రాలకు వెళ్లేందుకు ప్రణాళిక వేసుకోగా.. మరో కీలక మంత్రి ఇప్పటికే విదేశీ పర్యటనలో ఉన్నారు. అయితే ముందస్తుగా సంప్రదించకుండా, ఏకపక్షంగా క్యాబినెట్ భేటీ తేదీని సీఎం రేవంత్ ఖరారు చేయడాన్ని పలువురు మంత్రులు ఆక్షేపిస్తున్నట్టు తెలుస్తున్నది.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

**హైదరాబాద్, మే15 (అక్షరం న్యూస్):**
: 'ఇప్పుడు కావాల్సింది అధికార స్వరాలు కాదు.. ధికార స్వరాలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలి.. విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా పోరాడేవాళ్లు కావాలి.. యువకుడు, విద్యావంతుడు, ఉత్సాహవంతుడు ప్రశ్నించే తత్వం ఉన్న రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి ఎన్నుకోవాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. వరంగల్–ఖమ్మం %–% నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికలోనూ బీఆర్ఎస్ గెలిచిందని, ఈసారి కూడా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన తీరును ఈ మూడు జిల్లాల్లో ఉన్న 4.70 లక్షల నిరుద్యోగ యువత గుర్తించాలని కోరారు.

21 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని చెప్పిన కాంగ్రెస్ దగా డీఎస్సీ చేసిందని విమర్శించారు. తాము గతంలో ఇచ్చిన డీఎస్సీ పోస్టులకు మరో ఐదు వేల పోస్టులు కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్‌పై ఇప్పటికీ తేల్చలేదని, టెట్‌కు ఎలాంటి ఫీజులు తీసుకోబోమని చెప్పి ఇప్పుడు ప్రతి విద్యార్థి నుంచి రూ.2వేలు వసూలు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోనే మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు 73 శాతం అత్యధిక పే సేల్ ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, రెండు లక్షల ఉద్యోగ నియామకాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను తామే ఇచ్చినట్లు అబద్ధాలు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి యువత బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామన్నారని, ఇప్పటికే ఐదు నెలలు పూర్తయ్యాయని గుర్తుచేశారు. కల్లబొల్లి మాటలతో మోసం చేసిన కాంగ్రెస్ తీరును యువకులు ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రశ్నించాలని, తమ అభ్యర్థిని గెలిపిస్తే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారని చెప్పారు.

రాకేశ్‌రెడ్డి విద్యావంతుడు
బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి బిట్స్ పిలానీలో ఇంజినీరింగ్, పీజీ చేశారని, అమెరికాలో ఐటీ రంగంలో ఏడేండ్లు పనిచేశారని, ఆయన విద్యావంతుడు, ఉత్సాహవంతుడని కేటీఆర్ చెప్పారు. రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసేదాకా ప్రశ్నించే తత్వం ఉన్న రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి ఎన్నుకోవాలని కోరారు. గతంలో నల్లగొండలో నయీంను చూశామని, ఇప్పుడు కాంగ్రెస్‌కు ఓటేసి శాసనమండలికి పంపితే నయీం లాంటి వ్యక్తిని తయారు చేసిన వారమవుతామని చెప్పారు. ఒక బ్లాక్ మెయిలర్, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని వ్యక్తి, ఎప్పుడు ఎవరిని తిడుతాడో తెలియని వ్యక్తిని ఎన్నుకుంటే ఏం చేస్తాడో అందరికీ తెలిసిందేనని ఎద్దేవా చేశారు

జిల్లాల వారీగా సమావేశాలు
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై తెలంగాణ భవన్‌లో మొదట మూడు ఉమ్మడి జిల్లాల సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థులు నామా నాగేశ్వర్‌రావు, మాలోత్ కవిత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తాతా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# 'హిందూ–ముస్లిం' అని విడదీయను..

న్యూఢిల్లీ, మే 15: 'హిందూ–ముస్లిం' రాజకీయాలు చేయకూడదని తాను సంకల్పం తీసుకున్నానని ప్రధాని మోదీ అన్నారు. అలా విడదీసి రాజకీయాలు చేసిన రోజున ప్రజాజీవితంలో కొనసాగేందుకు తాను అర్హుడినే కాదని స్పష్టం చేశారు. 2002లో గోధ్రా ఘటన తర్వాత తన ప్రతిష్ఠను కావాలనే దెబ్బతీశారని విపక్షాలను విమర్శించారు. 'ఆంగ్ల వార్తాచానల్ సీఎన్ఎన్–న్యూస18'కు ఆయన ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. తన ఎన్నికల ప్రసంగాల్లో తానెప్పుడూ ముస్లింలను చొరబాటుదారులని అనలేదన్నారు. ఎక్కువ మంది పిల్లలను కలిగిఉన్నది ముస్లింలేనని కూడా అనలేదని తెలిపారు. 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారంటే దానర్థం వారు ముస్లింలు అనేనా? వారి పట్ల అంత అన్యాయంగా ఎలా వ్యవహరిస్తారు? కుటుంబాల్లో ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారి పోషణ, విద్య, వస్త్రాల కొనుగోలు మొదలైనవి కష్టమవుతాయి.

మతంతో సంబంధం లేకుండా పేదలందరి పరిస్థితి ఇలాగే ఉంటుంది' అని తెలిపారు. చిన్నతనంలో తమ ఇరుగుపొరుగున ముస్లిం కుటుంబాలు ఉండేవని.. వారి ఆచార వ్యవహారాలను దగ్గరగా చూసి అర్థం చేసుకున్నానని చెప్పారు. 'ఇతర పండుగల్లాగే మా ఇంట్లో ఈద్ కూడా జరిపేవాళ్లం. ఆ రోజున ఇంట్లో వంటచేసేవాళ్లు కాదు. పొరుగున ఉన్న ముస్లింల ఇళ్ల నుంచి భోజనం వచ్చేది. మొహర్రం ఊరేగింపులకు వెళ్లేవాళ్లం. తజియా (మహ్మద్ ప్రవక్త మనవడు ఇమాం హసన్ సమాధి ప్రతిరూపం)ను మోసేవాళ్లం. అలాంటి సమాజంలో నేను పెరిగాను. నాకు పలువురు ముస్లిం స్నేహితులు ఉన్నారు. కానీ ఈ కోణాన్ని ప్రచారం చేసుకోవడం నాకు ఇష్టం ఉండదు. వ్యక్తిగతంగా నాకు మద్దతిచ్చే ముస్లింలు చాలా మంది ఉన్నారు. అయితే మీరు ఇది చేయాలి.. ఇది చేయాలంటూ వారిని నిర్దేశించే శక్తి వేరే ఉంది. 2002లో గోధ్రా ఘటన తర్వాత నా ప్రతిష్ఠను కావాలనే దెబ్బతీశారు' అని అన్నారు.

నేను ప్రజాస్వామ్యవాదిని..
తాను ప్రజాస్వామ్యవాదినని.. 2014 నుంచి లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షం లేకపోయినా.. అందులో అతి పెద్ద విపక్షానికి చెందిన నేతను వివిధ కమిటీల్లో నియమించేలా చట్టం తీసుకొచ్చానని మోదీ తెలిపారు. అలా చేయకపోయినా ఇబ్బంది లేదని.. కానీ చేశానని చెప్పారు. 400కిపైగా సీట్లను సాధించాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రతిపక్షం బలంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. 'అయితే బలమైన ప్రతిపక్షమని అంటే.. పార్లమెంటు జరక్కుండా రచ్చరచ్చచేయడం కాదు. అది అప్రజాస్వామికం. దురదృష్టవశాత్తూ.. గత పదేళ్లలో ఆయా పార్టీలు తమ విపక్ష పాత్రను సక్రమంగా పోషించడంలో విఫలమయ్యాయి. ప్రతిపక్షంగానే విఫలమైనవారు పాలనలో ఎలా విజయవంతమవుతారు' అని నిలదీశారు. భారత్‌కు దృఢమైన ప్రజాస్వామ్యం ఉండాలని.. ఇందుకోసం పటిష్ఠ ప్రతిపక్షం ఉండాలని అన్నారు. అందుకే చిన్న చిన్న పార్టీలన్నీ కాంగ్రెసలో విలీనం కావాలని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మంచి సలహాయే ఇచ్చారని.. ఇదే జరిగితే గౌరవప్రదమైన విపక్షం ఏర్పడుతుందని చెప్పారు. 'అయితే విలీనమైతే.. ఈ ఎన్నికల్లో వచ్చే సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా ఏర్పడడం సాధ్యం కాదు. గుర్తింపు పొందిన ప్రతిపక్షంగా ఆవిర్భవించడానికి తగినన్ని సీట్లు వాటికి రావు' అని ప్రధాని స్పష్టం చేశారు.

# రుణమాఫీకి కార్పొరేషన్

**హైదరాబాద్, మే15 (అక్షరం న్యూస్):**
రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేసి తీరాల్సిందేనని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 18న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

మంత్రివర్గ సమావేశంలో ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఏపీతో పీటముడిగా ఉన్న అంశాలు, రైతుల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వచ్చే వానకాలం సీజన్‌కు పంటల ప్రణాళిక తదిరత అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సచివాలయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లతోపాటు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపు రుణమాఫీకి అవసరమైన నిధులను సమీకరించేందుకు ఉన్న వివిధ మార్గాలపై చర్చించారు. రూ.2 లక్షల రుణమాఫీకి విధి విధానాలు, ప్రణాళికలు రూపొందించాలని, మహారాష్ట్ర, రాజస్థాన్‌తోపాటు ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు.

అవసరమైతే ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి రుణమాఫీకి అవసరమైన నిధులను సర్దుబాటు చేయాలని, భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. వానకాలం ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. తడిసిన ధాన్యం, తేమ విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అక్రమాలకు పాల్పడే రైస్‌మిల్లర్లపై ఉకుపాదం మోపాలని ఆదేశాలు జారీ చేశారు.

విభజన అంశాలపై నివేదిక ఇవ్వండి
జూన్ 2వ తేదీకి రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల కేటాయింపు, ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. షెడ్యూలు 9, షెడ్యూలు 10లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ ఇంకా పూర్తి కాలేదని, విద్యుత్తు సంస్థల బకాయిలు ఇంకా తేలలేదని, పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని అధికారులు వివరించారు.

ఆయా అంశాలపై ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీలు వంటి అంశాలు పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. పదేండ్ల కాలానికి ఏపీకి కేటాయించిన లేక్‌వ్యూ గెస్ట్‌హౌజ్ వంటి భవనాలను జూన్ 2 తర్వాత ఆధీనంలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.




# ఇండియాలో కొత్త కోవిడ్ వేరియంట్

పట్టణాల్లో ఈ కేసులను పసికట్టారు. ఎస్ ప్రోటీన్‌లో మూడు సబ్‌స్టిట్యూషన్స్ ఉండడం వల్ల.. కేపీ.2 వేరియంట్.. జేఎన్.1 నుంచి వచ్చినట్లు నిర్ధారణ అవుతున్నది. కోవిడ్ కేసుల్లో కేపీ.1 వల్ల 28 శాతం కేసులు నమోదు అవుతున్నట్లు తెలుస్తోంది. ఇక కేపీ.1.1 వేరియంట్ వల్ల కేవలం 7.1 శాతం కేసులు మాత్రమే నమోదు అవుతున్నాయి.

ఇమ్యూనిటీ నుంచి తప్పించుకోవడంలో జేఎన్.1తో పోలిస్తే కేపీ.2 ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దాని వల్లే ఈ వేరియంట్ తో ఎక్కువ ఇన్ఫెక్షన్ జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న వాళ్లకు కూడా కేపీ.2 వేరియంట్ సోకే ప్రమాదం ఉందని కొలంబియా యూనివర్సిటీ వైరాలజిస్ట్ డాక్టర్ డేవిడ్ హెూ తెలిపారు.

ఫ్లిర్ట్ వేరియంట్ వల్ల.. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, ముక్కు కారడం, తల–ఒళ్లునొప్పులు, ఛాతి పట్టేయడం, శ్వాససరిగా తీసుకోలేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

# నేడు రాష్ట్రవ్యాప్త నిరసన

**హైదరాబాద్, మే15 (అక్షరం న్యూస్):**
వ్యవసాయానికి కరెంటు, నీళ్లు ఇవ్వకుండా అన్నదాతను ఏడిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పండించిన వడ్లు కొనకుండా గోస పెడుతున్నది. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల బస్తాలు పేరుకుపోయి, వానకు తడుస్తుంటే పట్టించుకోని సర్కారు తీరు చూసి గుండెమండిన అన్నదాతలు బుధవారం రోడ్డెక్కి ఆందోళనకు దిగారు.

ధాన్యం కొనాలంటూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు నిరసనలకు దిగారు. ఈ నేపథ్యంలో రైతులను గోసపుచ్చుకుంటున్న సర్కారుకు వ్యతిరేకంగా నిరసనలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. గురువారం అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటూ గులాబీ సైనికులకు పిలుపునిస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

రైతుల పక్షాన నిలబడాలని బీఆర్ఎస్ శ్రేణులను కోరారు. రైతాంగానికి భరోసా కల్పించే దిశగా నిరసన కార్యక్రమాలతోపాటు ప్రతిరోజూ వడ్ల కల్లాల వద్దకు వెళ్లి రైతులకు అండగా నిలవాలని సూచించారు. రైతుల హకులను కాపాడేందుకు, వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

అవసరం తీరంగనే నాలుక మడత
లోక్‌సభ ఎన్నికలు ముగిసీ ముగియగానే బోనస్‌పై నాలుక మర్లేసిన కాంగ్రెస్‌పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలింగ్ ముగిసిన తెల్లారే వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు సన్నవడ్లకే బోనస్ అంటూ చేసిన ప్రకటనపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నట్టు చెప్పారు.

మాటమార్చిన సర్కారుపై పిడికిలెత్తారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన మర్నాడే వరికి క్వింటాలకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటూ రైతాంగాన్ని వంచించారని, మోసం చేశారని, దగాచేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 90 శాతం మంది రైతులు దొడ్డురకం వడ్లనే పండిస్తారని, ఈ విషయం తెలిసి కూడా సన్నవడ్లకే బోనస్ ఇస్తామని ఎట్లా ప్రకటిస్తారని నిలదీశారు. 'ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్‌కు రైతుల అవసరం తీరింది.

అందుకే నాలిక మర్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నది. సన్నవడ్లకు మాత్రమే అనేమాట ఎన్నికలకు ముందు చెప్పి ఉంటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కుతుక్కు చేసేవాళ్లు. ప్రజలు ఇప్పటికీ ఆగ్రహంతో ఉన్నారు. రైతుబంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నది. రైతాంగ హకులను, హామీలను సాధించేందుకు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపడుతున్నది' అని కేసీఆర్ స్పష్టం చేశారు.


# మరో 4 రోజులు వర్షాలు

**హైదరాబాద్, మే15 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో నాలుగు రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురువారం నుంచి ఈ నెల 19 వరకు అక్కడక్కడా తేలికపాటు లేదా మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. జగిత్యాల, సిరిసిల్ల, మహబూబాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వరంగల్, గద్వాల, హనుమకొండ, నారాయణపేట జిల్లాల్లో గురువారం వర్షాలు కురుస్తాయని తెలిపారు.

ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఉదయం ఎండకాసినా, సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షం కురుస్తుందని అధికారులు పేర్కొన్నారు. 38 డిగ్రీల నుంచి 43 డిగ్రీల మధ్యలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నదని తెలిపారు. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడుతాయని, నగర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వేస్టేషన్ రోడ్డులోని ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వృద్ధుడు (65) వడదెబ్బతో మంగళవారం మృతిచెందినట్టు కాచిగూడ అడ్మిన్ ఎస్సై సుభాశ్ తెలిపారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు షాకే

## జూన్ నాలుగున దిమ్మతిరుగుడు ఖాయం : బండి సంజయ్



కరీంనగర్ : ముస్లింలంతా ఏకమై బండి సంజయ్ ని ఓడించాలని కేసీఆర్ పిలుపునిస్తే హిందువులంతా ఏకమై బండి సంజయ్ ని గెలిపించబోతున్నారని అన్నారు బిజెపి అభ్యర్థి బండి. హిందువులు ఏకమైతే ఎలాంటి ఫలితాలు వస్తాయో జూన్ 4వ తేదీన కరీంనగర్ పార్లమెట్ నియోజకవర్గం పరిధిలో చూపించబోతున్నారన్నారు. ఈ మేరకు ఆయన ట్విట్ చేశారు..జూన్ 4న రాబోయే ఫలితాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కు చెంపపెట్టు తప్పదని అన్నారు. కేసీఆర్ లాంటి వ్యక్తుల కుటిల పన్నాగాలకు హిందువులంతా ఐక్యత చూపించారన్నారన్నారు. ఆ షాక్ ను చూసి కేసీఆర్ తట్టుకునేందుకు పక్కన సిద్దంగా డాక్టర్లను పెట్టుకోవాలన్నారు. కేసీఆర్ వందేళ్లు బతకాలని కోరుకునే వ్యక్తులం తామని.. ఇకనైనా ఓ వర్గానికి కొమ్ము కాస్తూ హిందువులను రాచిరంపాన పెట్టవద్దన్నారు. తన గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజలు పని చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ ఏర్పడాలనే సంకల్పంతో అలుపెరుగని కృషి చేసిన బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సీనియర్ పాత్రికేయుడు పెనుగొండ సదానందం అనారోగ్య సమస్యలతో మృతి



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.15/ అక్షరం న్యూస్ కొత్తగూడెం పట్టణ సీనియర్ పాత్రికేయుడు ,కరాటే మాస్టర్ పెనుగొండ సదానందం అనారోగ్య సమస్యలతో కొంత కాలంగా బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న టీయూడబ్ల్యూజె, టీజేఎఫ్ నాయకులు ,కార్యకర్తలు తమ తీవ్ర సంతాపం సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## మంత్రి పొన్నం సతీమణి పుట్టినరోజు వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 15(అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల పుట్టినరోజు వేడుకలు భీమదేవరపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని కొత్తకొండలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా, చిదురాల స్వరూప, ఊసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, సామల లింగమూర్తి, పొన్నాల మురళి, మాడుగుల ఎజ్రా, చిదురాల సురేష్, మీస మహేష్, దస్తరి శ్రావణ్ కుమార్, శ్రీ రామోజీ సమ్మయ్య, బొల్లంపల్లి షెడ్రెక్, కొంగొండ సమ్మయ్య, గుళ్ళ పూర్ణచందర్, మాడుగుల సంపత్, సిద్ధమల్ల వెంకటేష్, సయ్యద్ భాష, అంబాల రాజు, తకిల్ పాషా, నగరబోయిన నాగరాజు, హరికృష్ణ, వొల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని అధికారులను కోరిన ప్రభుత్వ విప్....!



ఓబుధవారం రుద్రంగి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా రైతులతో కలిసి కూర్చొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు..వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట, మేడిపల్లి భీమారం, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండల పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు కోరారు..అనంతరం పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, జగిత్యాల జిల్లా కలెక్టర్ యస్మిన్ పాషా,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగం జయంతి, డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి, డి ఎమ్ జితేందర్ ప్రసాద్, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తూ,రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని కోరారు..లారీల కొరత లేకుండా చూడాలని కోరుతూ లారీ ఓనర్ అసోసియేషన్ వారికీ, వేములవాడ పట్టణ పరిధిలోని వ్యాన్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు.. అనంతరం జిల్లా పార బాయిల్డ్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు తో మాట్లాడి ధాన్యం బస్తాలను త్వరగా దిగుమతి చేసుకోవాలని సూచించారు.. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే తనను సంప్రదించాలని పేర్కొన్నారు...

## పోలీసుల సమయస్ఫూర్తి తో తప్పిన అగ్ని ప్రమాదం



పెద్దపల్లి టౌన్ మే 15 అక్షరం న్యూస్

పోలీసుల సమాస్ఫూర్తితో భారీ అగ్రి ప్రమాదం తప్పింది. వివరాలకు వెళితే పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బంధంపల్లి గ్రామ సమీపంలో రాజీవ్ రహదారిపై బంధంపల్లి కి చెందిన రైతు తన పొలంలో వరిగడ్డలకు నిప్పు పెట్టాడు ఆ మంటలు క్రమీపిన పెరిగి బంధంపల్లి పెట్రోలు బంకు వరకు వ్యాపించాయి అదే సమయంలో అటుగా వెళుతున్న పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్ఐ రామస్వామి గమనించి పెట్రోల్ బంకు వద్ద వ్యాపించిన మంటలను పోలీస్ సిబ్బంది శరత్ శ్రీకాంత్ డ్రైవర్ శ్రీనివాస్ ల సహకారంతో ఆర్పివేసి అనంతరం ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించారు ఫైర్ ఆఫీసర్ దేవనంది శ్రీనివాస్ వేంటనే అక్కడకు చేరుకుని ఎంతో సమయ స్ఫూర్తితో మంటలను ఆర్పిన పోలీస్ సిబ్బందిని అక్కడున్న వారు అభినందించారు.

# వేములవాడ గుడి అభివృద్ధి, పార్క్ పనుల పరిశీలన....!









- అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి.
- జూన్ 15 వ తేదీ లోగా గుడి చెరువు పనులు పూర్తి చేయాలి.
- కలెక్టర్ అనురాగ్ జయంతి.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 15 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి స్వామి గుడి చెరువు అభివృద్ధి పనులు అందంగా, ఆహ్లాదకరంగా

తీర్చిదిద్దాలని అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించి పనులు సంప్రదాయ బద్ధంగా, ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఉండాలని సూచించారు. పిల్లల ఆట స్థలాలు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఆడుకునే పరికరాలు ఏర్పాటు చేయాలని, రంగులు వేయించాలని ఆదేశించారు. వాకింగ్ ఏరియా, ఓపెన్ జిమ్ తదితర పనులన్నీ జూన్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మికుల సంఖ్యను పెంచి, పనులు త్వరితగతిన చేపట్టాలని పేర్కొన్నారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు. సూర్య నమస్కార్ వద్ద మొక్కలు, గ్రీనరీ ఏర్పాటు



చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో వేములవాడ మున్సిపల్ ఆద్వర్యంలో నిర్మిస్తున్న పార్క్ ను కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు పలు సూచనలు చేశారు. ఇక్కడ టూరిజం సీఈ వెంకటరమణ, డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్ రెడ్డి, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు..







- వారికీ వచ్చే అన్ని ఆరోగ్య సమస్యలకు చికిత్స..
- ప్రతి మంగళవారం సేవలందించనున్న క్లినిక్..
- వైద్య సేవలను ట్రాన్స్ జెండర్లు ఉపయోగించుకోవాలి...
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు...

మహబూబాబాద్ /గార్ల /మే 15/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ప్రతి మంగళవారము ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా ఓ పి గది (ఓ పి సెక్షన్) గ్రౌండ్ ఫ్లోర్ లోని రూమ్ నెంబర్ పదిహేను నందు ఏర్పాటు చేయడం జరిగినదని ఇట్టి సేవలను ట్రాన్స్ జెండర్లు ఉపయోగించుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ క్లినిక్ లో ట్రాన్స్ జెండర్ లకు వచ్చే హార్మోన్ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలకు సుశిక్షితులైన వైద్యులు చికిత్స అందించనున్నారని తెలిపారు. ట్రాన్స్ జెండర్ ల కొరకు ఏర్పాటు చేసిన క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలని, హార్మోన్, మరియు ఇతర ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.



## అకాల వర్షాలు దిక్కు తోచని స్థితిలో దమ్మపేట రైతులు



**ఆందోళనలో వరి, శనగ, జీడీ, మామిడి రైతులు, ప్రభుత్వం అధోకోవాలని కోరుతున్న రైతులు**

భద్రాద్రి జిల్లా/ దమ్మపేట/ మే.15/ అక్షరం న్యూస్‌బీ అరుగలం శ్రేమించి పండించిన పంట చేతికి వచ్చిన తర్వాత అకాల వర్షాల వల్ల దిక్కు తోచని స్థితిలో దమ్ముపేట రైతులు దినావస్థలో ఉన్నారు. దమ్మపేట..మండలంలో గత రెండు రోజుల నుండి హఠాత్తుగా సాయంత్రం సమయంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అరుగలం శ్రేమించి పండించిన పంట చేతికి వచ్చిన రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు . మండల పరిధిలోని ముఖ్యపంటలైన వరి, శనగ, జీడీ, మామిడి, రైతులు అకాల వర్షాలతో లబో దిబో మంటున్నారు. కాల క్రమేణ జరగలసిన మార్పులకు అతీతంగా జరగడంతో ముఖ్యంగా వరి, శనగ, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా మామిడి విషయానికి వస్తే మరో పది పదిహేను రోజులలో కోతలు మొదలై ,మార్కెట్ కు ఎగుమతి అయ్యే దశలో, ఈ వర్షాలు రైతుల నడ్డి విరిసాయి. ఈ సీజన్లో ప్రసిద్ధి ఊరగాయ.. ప్రతి ఇంటిలో నిలువ ఉండే ఈ ఘాటు తెలుగు శాఖ హారం అత్యంత ప్రియమైనది, ఇటువంటి రోజులలో అకాల వర్షాల వలన ఇటు రైతులు అటు ప్రజలు రెంటికి రేవాడిలా అయ్యారు . ఇటువంటి అకాల పరిణామాలు మరలా జరిగే అవకాశం ఉన్నాదని, సంబంధిత అధికారులు రైతులకు సరి అయిన సలహాలు సూచనలు ఇవ్వడంలో విఫలం అయ్యారని రైతులు,సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆకాశాన్ని చూసుకుంటూ ఆధారపడే ప్రతి రైతు ను సంబంధిత అధికారులు నష్ట పరిధినీ పరిశీంచాలని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -15(అక్షరం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంటు లో భాగంగా ముస్తాబాద్ మండలంలో ముస్తాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ మరియు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ముస్తాబాద్ మండల స్థాయి టోర్నమెంట్ లో భాగంగా ప్రతి గ్రామం నుంచి ఒక వాలీబాల్, కబడ్డీ టీం కి అవకాశం ఇస్తున్నామని ఆసక్తి కలిగిన క్రీడాకారులు తేది 16సాయంత్రం నాలుగు గంటల లోపు తమ యొక్క టీం వివరాలు పోలీస్ స్టేషన్ లో తెలుపగలరని కోరారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెండు జట్ల ను జిల్లా స్థాయికి సెలెక్ట్ చేస్తామని తెలిపారు..9666155150,9866649293 నెంబర్ల కు ఫోన్ చేసి తమ టీం యొక్క వివరాలు తెలపగలరని ఎస్ ఐ కోరారు.

## యమపాశంలా విద్యుత్ వైర్లు......



హుస్నాబాద్/సిద్దిపేట,మే 15(అక్షరం న్యూస్)

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన రైతు బండి రవీందర్ వ్యవసాయ పొలంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయని అన్నారు.ఈ కరెంటు తీగలను సరిచేయమని లైన్ మెన్ రాజేందర్ కు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని తెలియజేశారు. ప్రమాదం జరిగి ఎవరైనా మరణిస్తే కానీ కరెంట్ తీగలు సరి చేయరా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ వైర్లు అలా వేలాడడంతో వరి కోసుకోవడం కానీ, నాటు వేయడం కానీ, ట్రాక్టర్ తో దున్నించడం చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. దీనిపై పై అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని రైతు కోరారు.


## చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు అంబేద్కర్

**స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**



జఫర్ గడ్, మే15, అక్షరంన్యూస్ : జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని సాగరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి భూమి పూజ కార్యక్రమంలో బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ రూప కర్తగా, న్యాయవాదిగా ఆర్థిక శాస్త్రవేత్తగా రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా ఇలా అన్ని రంగాల్లో సేవ చేసిన మహా నీయుడు అంబేద్కర్ అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి : నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యాక్షులు రమేష్ రెడ్డి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 15 / అక్షరం న్యూస్ : అనుకోని విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాలని నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యాక్షులు రమేష్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బుధవారం ఉడంగడ్డలోని జిహెచ్ఎంసి గ్రౌండ్లో ఏజెన్సీ రెస్కి టీం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఫైర్, భారీ వర్షం, ఈదురు గాలి వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. ఈ పరిష్కార మార్గాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శిశుగృహ పిల్లలకు వస్తువుల వితరణ - డాక్టర్ అనితా రెడ్డి



హన్మకొండ జిల్లా /బాల సముద్రం /అక్షరం న్యూస్ : ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి పసి పిల్లల హెూమ్ శిశుగృహ పిల్లలకు అవసరమైన బట్టలు, పరుపులు బొమ్మలు , డైపర్స్,పాల డబ్బాలు, సబ్బులు ,దోమతెరలు ఇలా పసి పిల్లల కు అవసరమైన ప్రతి ఒక్కటి ఉచితంగా ఏర్పాటు చేసారు. మరో దాత తంగెళ్ళపల్లి కిషన్ నరేష్ బొమ్మలు, ఇంకొంత పిల్లల సామాగ్రి ని అందించాడు. అన్నిటిని శిశుగృహ సిబ్బందికి డాక్టర్ అనితా రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ అంతా చెత్త కుండీల్లో, ముళ్ల పొదలలో ఆడ పిల్లలను వద్దు అనుకొని విసిరి వదిలేసిన పిల్లలు ఉంటారని వారికి అమ్మను కాలేకపయినా అమ్మ ప్రేమను అందించాలని ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మన వరంగల్ ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా హన్మకొండ నగరంలో అలాగే గ్రామాల్లో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు జన్మనిచ్చే సందర్భంలో ఎన్నో ఆశలు పెట్టుకుని అమ్మాయి అయినా అబ్బాయి అయినా వారిని కంటికి రెప్పలా చూసుకునే తల్లిదండ్రులు మనకు ఎంతో మంది కనబడతారు. అయితే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు గర్భిణీ స్త్రీలకు చేసి పాపా బాబు అని చెప్పడానికి చట్టం అంగీకరించదు. అయినా కొంతమంది తల్లిదండ్రులు తెలుసుకుని బృణహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఊరుకొండ గ్రామంలో ఎవరో గుర్తుతెలియని తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన ఆడపిల్లను బ్రతికుండగానే భూమిలో పాతిపెట్టిన దాన్ని చూసిన స్థానికులు వెంటనే స్పందించి పోలీసులు దృష్టి తీసుకురావడం సమాజంలోని మానవతా హృదయం ఉన్న వ్యక్తులు అధికారులు వెంటనే స్పందించినందువల్ల పాపను కాపాడగలిగాము. ముఖ్యంగా ప్రతి తల్లిదండ్రి కి విజ్ఞప్తి మీరు మీ పిల్లలకి జన్మనిచ్చే సందర్భాల్లో మీరు పోషించలేని పరిస్థితిలో ఉన్నట్లయితే ఆ పాపను గాని బాబును గానీ హత్య చేయకుండా బాలల న్యాయ మండలి చట్ట ప్రకారం మీరు స్వచ్ఛందంగా ఆ పిల్లల్ని ప్రభుత్వానికి అప్పగించ వచ్చు. ఈ అప్పగించిన పిల్లలను సమాజంలో ఎవరైతే పిల్లలు లేని దంపతులు ఉన్నారో వారికి పిల్లల దత్తత చట్ట ప్రకారం వారికి అందజేయడం జరుగుతుంది. ఈ ఆడపిల్ల రక్షించే ఉద్యమంలో ఉద్యమంలో ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు మహిళా సంఘాల ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అందరూ కలిసికట్టుగా ఆడపిల్లల యొక్క ప్రాధాన్యత గురించి వివరించి వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను అందజేటట్లు చూడాలి, , అలాగే ఆడపిల్లలను పూర్తిగా ప్రేమ పూర్వకంగా చూసి వారిని అభివృద్ధి లోకి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అలాగే చైల్డ్ లైన్ బాలల పరిరక్షణ విభాగం విస్తృతంగా ఆడపిల్లల రక్షణ సంరక్షణ విషయంలో, జేజే ఆక్ట్ చట్టం పట్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, డోనర్ తంగెళ్ళపల్లి కిషన్ నరేష్, దేవరకొండ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పార్క్ స్థలాన్ని కాపాడాలి





## ప్రభుత్వ పార్క్ స్థలాన్ని కాపాడాలి: బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 15 / అక్షరం న్యూస్ : కోట్ల రూపాయల విలువైన పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 20 లో వేస్టాండ్ కాలనీ లే అవుట్ చేసినప్పుడు అప్పటి స్థల యజమానులు కాలనీ వాసుల సౌకర్యార్థం 6 పార్కు స్థలాలను ఏర్పాటు చేశారు. ఈ 6 పార్కు స్థలాలలో ఒకదానిలో దేవాలయాన్ని నిర్మించగా. మరో పార్కు స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించారు. ఇంకో స్థలాన్ని పార్కుగా బీజేఎంసీ అధికారులు అభివృద్ధి చేశారు. మిగతా 3 పార్కు స్థలాలు ఖాళీగా ఉండగా. ఒక దానిలో కొంతమంది కూలీలు గుడిసెలు వేసుకొని ఉన్నారు. ఇంకో పార్కు స్థలం సగానికి పైగా కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. ఇవన్నీ పోను ప్లాట్ నెంబర్ 36 ఆనుకొని ఉన్న 400 గజాల పైగా ఉన్న పార్కు స్థలం పై కొంతమంది కబ్జా రాయుళ్ల కన్ను పడిందని అన్నారు. ఈ ప్రాంతంలో గజం విలువ 80000 వేల రూపాయల పైన ఉండడంతో ఈ స్థలాన్ని ఎలాగైనా ఆక్రమించుకోవాలని చూస్తున్నారని వెల్లడించారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ విలువైన పార్క్ స్థలంలో కంచెను ఏర్పాటు చేసి. ఈ స్థలంలో లైబ్రరీ ఏర్పాటుచేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

## చందాలు దందాలు చేసేవారు.... కాంగ్రెస్ పార్టీలో పెత్తనం చేస్తున్నారు

- **కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు**
- **కొత్తగూడెంలో నిజమైన కాంగ్రెస్ వాదులకు ఇబ్బందులు**
- **పార్టీ పునఃనిర్మాణం కోసం ప్రణాళిక చేస్తా,**
- **స్థానిక సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా**
- **రియల్ ఎస్టేట్ , ఇసుక, మద్యం దందా చేసేవారు తమ ప్రయోజనాల కోసం పార్టీలో చేరారు టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ : జె.బి.శౌరి**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.15/ అక్షరం న్యూస్ బీ రియల్ ఎస్టేట్ , ఇసుక, మద్యం దందా చేసేవారు తమ ప్రయోజనాల కోసం పార్టీలో చేరారు టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జె.బి.శౌరి ఆరోపించారు. భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జె.బి.శౌరి విలేకరుల సమావేశం నిర్వహించారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా సహకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, భవిష్యత్ లో ఇది పలు ఇబ్బందికర పరిస్థితులకు దారి తీస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ అభ్యర్థికి 27వేల మెజారిటీ వచ్చిన విషయం అందరికి తెలుసని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి కొత్తగూడెం నియోజకవర్గంలో 60వేల మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను అనునిత్యం విమర్శించిన వారందరు నేడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తమ ఆధిపత్యాన్ని చెలాయించే పరిస్థితి నెలకొందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. పార్టీ అధిష్టానం కూడ నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. పార్టీ జెండా మోసిన, పార్టీ అభివృద్ధి కోసం కష్ట పడ్డ వారి మనుగడకు ముప్పు ఏర్పడిందని, కొంతమంది దగా కోరులు, బ్రోకర్ గాళ్ళు తమ వ్యాపారాల కోసం పార్టీలో చేరి అసలైన కాంగ్రెస్ వాదులపై పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. కాంగ్రెస్ వాదుల మనోభావాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళి వారికి న్యాయం చేస్తామని శౌరి హామీ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఇసుక, మద్యం దందా చేసేవారు తమ స్వప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని, కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ పునఃనిర్మాణం కోసం కష్టపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, ఓబిసి టౌన్ అధ్యక్షుడు జయప్రకాష్, కొత్తగూడెం టౌన్ యోజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ ఉస్మాన్, జిల్లా మహిళా నాయకురాలు షబానా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఏలూరు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్ లో తనిఖీలు నిర్వహించిన ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రకాష్

వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ మే 15 అక్షరం న్యూస్/

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకట రమణ ఆదేశాల మేరకు జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రకాష్ బృందం చే నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్ వందన నర్సింగ్ హెూమ్, పావని నర్సింగ్ హెూం, వీఎన్నార్ హాస్పిటల్, లీల హాస్పిటల్ తనిఖీలు చేయడం జరిగినది. ఇందులో పావని నర్సింగ్ హెూమ్ లో ఉండవలసిన డాక్టర్లకు బదులుగా ఇతర డాక్టర్లు పనిచేయడం వలన అర్హత లేకుండా ల్యాబ్ నిర్వహిస్తున్న సిబ్బందిని గుర్తించి ఆ సిబ్బంది ద్వారా మేనేజ్మెంట్ కు నోటీసులు ఇవ్వడం జరిగినదని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ తెలిపినారు.

మాత శిశు సంక్షేమ అధికారి డాక్టర్ ఆచార్య గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయు ప్రైవేటు ఆస్పటల్ లో తనిఖీలు నిర్వహించినారుప్రైవేట్ హాస్పిటల్లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అబార్షన్ చేసిన, అనవసరమైన ఆపరేషన్ చేసిన రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా నిర్వహిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అనుమతి పొందని డాక్టర్లు వైద్యం చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ అధికారి డాక్టర్ ఆచార్య డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఎల్.డి కంప్యూటర్ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు .



## ఘనంగా గిట్ల ముకుంద రెడ్డి జయంతి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 15 అక్షరం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డి 80 వ జయంతి వేడుకలను మండలంలోని కునారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీసా రాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గీసా రాజు మాట్లాడుతూ ముకుంద రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తుచేస్తూ కునారం గ్రామంలో సర్పంచ్ గా మొదలు పెట్టిన ఆయన రాజకీయ జీవితం పెద్దపెల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు సేవలందించాలన్నారు ఒక మహోన్నత వ్యక్తి మన మధ్యన లేకపోవడం బాధాకరం అన్నారు వారి ఆశన సాధన కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీసా రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్) యువజన సంఘం మండల అధ్యక్షులు సోన్నాయి శివరామకృష్ణ, ఆషాడపు సురేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నీళ్లు లేక అవస్థలు పడుతున్న ప్రజలు, పట్టించుకోని అధికారులు..

- ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన మహిళలు..
- గత ఆరు రోజులుగా మంచినీళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు,వృద్దులు పట్టించుకోని అధికారులు...
- నాలుగు నెలలుగా జీతాలివ్వని ప్రభుత్వం, విధులకు హాజరు కానీ పారిశుధ్య కార్మికులు...
- మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి..
- జి. సక్రు సిపిఐ (ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి...

మహబూబాబాద్ /గార్ల /మే 15/అక్షరం న్యూస్..

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ పరిధిలోని దేశ్య తండ, మంగలి తండ, ఎస్ టీ కాలనీ గ్రామాలకు గత ఆరు రోజులుగా మంచినీళ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ (ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసలే వేసవి తాపం తో ఇబ్బంది పడుతున్న వృద్దులకు మంచినీళ్లు లేకపోవడం తో వారి దాహర్తి తీర్చేదేవరో అని రోదిస్తున్న వృద్ధుల బాధలు వర్ణాతీతం అని ఆయన అన్నారు. ఆరు రోజులుగా మంచినీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, స్నానాలకు, పశువులకు తాగుటకు నీళు ళ్లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. గ్రామపంచాయతి కార్యదర్శి, ప్రత్యేక అధికారి నిర్లక్ష్యం మూలంగానే మంచినీటి సమస్య తీవ్రతరం అయిందని అన్నారు. మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాధులే కరువయ్యారని అన్నారు. సమస్యను పరిష్కరించవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహారిస్తున్నారని అన్నారు. ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ లు స్పందించకపోవడం శోచనియమని అన్నారు. మంచినీటి సమస్యతో సతమతమవుతున్న ప్రజలకు సత్వరమే, సమస్యను పరిష్కరించి, ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో విధులకు హాజరు కానీ పారిశుధ్య కార్మికులకు తక్షణమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల, జిల్లా అధికారులు చొరవ తీసుకోని సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలకు పునుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ ఎల్ )న్యూడెమోక్రసీ నాయకులు వి. సక్రు, హరి, సీతారాం, పద్మ, బోడి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.







## గ్రామీణ వైద్యులు పరిమితి మించి వైద్యం చేయరాదు

**వ్యవస్థాపకులు ఎస్ఎన్ హరిబాబు**



వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మే 15 అక్షరం న్యూస్/ నర్సంపేట డివిజన్ పరిధిలోని ఆర్ఎంపీ పీ ఎంపీ అసోసియేషన్ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నర్సంపేట లోని ఆర్.ఎం.పి పి.ఎం.పి డివిజన్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో డివిజన్అ ధ్యక్షులు టి స్వామినాథ్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీలు శృతి మించిన వైద్యం చేయరాదని, పేరుకు ముందు డాక్టర్ అని, అబార్షన్లు చేయటం గాని, అబార్షన్లకు ప్రోత్సహించడం గాని చేయరాదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అని మాత్రమే బోర్డు మీద రాయించుకోవాలని అంటూ సూచనలు ఇచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపీ,పి.ఎం.పీ సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఎస్ఎన్ హరిబాబు మాట్లాడుతూ

ఆర్ఎంపి వ్యవస్థను నిర్వీర్య పరచాలి అనుకునేవారు ప్రతి గ్రామంలో ఒక క్వాలిఫైడ్ డాక్టర్ స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని స్థానికంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలపై దాడులు నిర్వహించడం సబబు కాదని, ఈ దాడులు వెంటనే ఆపాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ దాడులు ఇలాగే కొనసాగుతే స్థానిక ఎమ్మెల్యే నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు రిప్రజెంటేషన్ జరుపు తూనే ప్రజా సహకారంతో ఉద్యమాల్ని నిర్వహించడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లాఅధ్యక్షుడు పెండ్యాల సదానందం, ఉపాధ్యక్షులు పెండ్యాల మధు, ప్రధాన కార్యదర్శిపెసరగొండ రమేష్ ,సంయుక్త కార్యదర్శి పాలడుగుల జీవన్,డివిజన్ ప్రధాన కార్యదర్శి కే భరత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సిరాజుద్దీన్, కోశాధికారి జన్ను నరేష్, డివిజన్ సంయుక్త కార్యదర్శి నల్గొండ సుధాకర్, మండలాల అధ్యక్షులు ఊటుకూరు చక్రపాణిగారు,పుట్ట హనుమయ్య ,పుప్పాల శ్రీను,నాయకులు దండెం శ్రీను మాదాసి శ్రీనివాసు,గాదం సురేష్,మధు,శ్యామ్, రజాక్, పాషా, శ్యామ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు

## యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్లో ట్రయల్ రన్

**విజయవంతంగా చేపట్టిన అధికారులు**

యాదాద్రి,మే15అక్షరం న్యూస్

యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్లో అధికారులు రెండు యూనిట్లకు విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించారు. ప్లాంట్కు అవసరమైన మెటీరియల్ సరఫరా, రైల్వే, రోడ్డు రవాణా వ్యవస్థలను త్వరగా అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే ప్రత్యేక పాలసీ తీసుకునేందుకు సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్న రెండు యూనిట్లకు సంబంధించిన యాక్సిలరీ బాయిలర్లను లైట్ అప్ చేశారు . దీంతో యాదాద్రి ఎ÷-లాంట్ పవర్ జనరేషన్లో చారిత్రక ఘట్టం మొదలైంది. దశల వారీగా పవర్ జనరేషన్ చేపట్టి త్వరలో గ్రిడ్కు అనుసంధానం చేయనున్నారు. ఇటీవలే యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతిచ్చింది. దీంతో జెన్ కో విద్యుత్ ఉత్పత్తికి సన్నాహాలు చేసింది. దీనిలో భాగంగా మొదటి విడతగా 800 మెగావాట్లను ఉత్పత్తి చేసే రెండు యూనిట్లతో 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ రెండు యూనిట్లకు సంబంధించిన యాక్సిలరీ బాయిలర్లను లైట్ అప్ చేశారు. ఆ తర్వాత రెండో విడతలో మరో 800 మెగావాట్ల మూడు యూనిట్లతో 24,00 మెగా వాట్లు ఉత్పత్తి చేయనున్నారు. మొత్తంగా యాదాద్రి థర్మల్ పవర్ ఎ÷-లాంట్ నుంచి 4,000 మెగావాట్ల కెపాసిటీతో యాదాద్రి పవర్ ఎ÷-లాంట్ ఏర్పాటైంది. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి వైటీపీఎస్ పనుల పురోగతిని పరిశీలించిన విషయం తెలిసిందే. వైటీపీఎస్లో ముగ్గురు మంత్రులు ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఎ÷-లాంట్లో యూనిట్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉంది..బొగ్గు తరలించే రైల్వే ట్రాక్ నిర్మాణ పురోగతి, గతంలో జరిగిన పనుల బిల్లుల చెల్లింపులు, రానున్న కాలంలో జరగాల్సిన పనులు,

నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో జరిగిన అవకతవకలపై మంత్రులు సమీక్షించారు. ఇంకా ఎంత మందికి నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది.. తదితర అంశాలతో ప్రపంచం మొత్తం హరిత విద్యుత్, పునరుత్పాదక ఇంధనం వైపు దూసుకుపోతుంటే గత పాలకులు థర్మల్ పవర్ పై దఅష్టి సారించారు. వివిధ కారణాలతో జాప్యం చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం పడిందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ప్లాంట్లో నైపుణ్యం, నైపుణ్యం ఉన్న వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఎల్ అండ్ టికి 2 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం

**రాజకీయ ఒత్తిడే కారణమన్న సిఐటియూ**

విశాఖపట్టణం,మే15అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం రక్షణరంగానికి అవసరమైన 5 ఫ్లీట్ సపోర్టు నౌకలను సుమారు రూ.20 వేల కోట్లతో నిర్మించడానికి విశాఖలో హిందూస్థాన్ షిప్యార్డుకు ఆర్డరు ఇచ్చింది. కానీ హిందూస్థాన్ షిప్యార్డు యాజమాన్యం ఇందులో 2 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం రాజకీయ ఒత్తిడితో ఎల్ అండ్ టి కి ఇవ్వడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. ఈ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు తెలిపారు. బుధవారం విశాఖ జిల్లా సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రెస్మీట్ జరిగింది. ఈ ప్రెస్మీట్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎం.కుమార్ మంగళం పాల్గన్నారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ?. విశాఖ షిప్యార్డుకు పూర్వవైభవం తెచ్చే వర్కు ఆర్డర్లు వచ్చినా వాటిని ప్రైవేట్ ఎల్ అండ్ టి కంపెనీకి నామినేషన్ బేసెస్లో అప్పగించడం ప్రమాదకరమన్నారు. దేశంలో విశాఖ షిప్యార్డుకు సహజ సిద్ధమైన యార్డు, డ్రైడాక్లున్నాయన్నారు. గతంలో 7500 మంది పర్మినెంట్ నైపుణ్య కార్మికులు పనిచేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. 82 వసంతాలు పూర్తి చేసుకున్న మొట్ట మొదటి నౌక నిర్మాణ సంస్థ హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ అని? ఇప్పటికి సుమారు 200 పైబడి విభిన్న నౌకల నిర్మాణం చేసిన ఘనత షిప్యార్డ్కు ఉందని వివరించారు. విశాఖ హిందూస్థాన్ షిప్యార్డును బలహీనపరిచే విధంగా చైర్మన్ హేమంత్ ఖత్రీ నిర్ణయాలు చేయడం షిప్యార్డు అభివఅద్ధికి ఆటంకం అని నరసింగరావు ఆరోపించారు. క్రితం నెల డిఫెన్స్ సెక్రటరీ శ్రీ గిరిధర్ అరమనే షిప్యార్డ్ కు విచ్చేసిన సందర్భంగా ? కార్మికులు 5 ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం చేపడతామని, ఆర్డర్లు ప్రైవేట్ వారికి ఇవ్వకుండా చైర్మన్ను ఆదేశించాలని కోరినా యాజమాన్యం, ప్రభుతం ఎల్ అండ్ టికి 2 నౌకల నిర్మాణం అప్పగించే చర్యలు చేపట్టడం గర్హనీయమన్నారు. వెంటనే ఈ చర్యలు నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతే కాకుండా రెండు సంవత్సరాల క్రితమే స్లిప్వే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.5 వేల కోట్లు బ్యాంక్ రుణాలు యాజమాన్యం తీసుకున్నది కానీ, మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నేటికి చర్యలు తీసుకోలేదు అని చెప్పారు. కానీ, వడ్డీలు మాత్రం ప్రతీనెలా బ్యాంకులకు చెల్లిస్తున్నదన్నారు. కావాలని ఎల్ అండ్ టి కి ఐదు ఫ్లీట్ల నౌకల నిర్మాణం అప్పగించడానికి సిఎండి కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత 2 సంవత్సరాల నుండి ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో సిఎండి సమాధానం చెప్పాలని నరసింగరావు డిమాండ్ చేశారు. నౌక నిర్మాణానికి అవసరమైన అన్ని తరగతుల ఉద్యోగులు, కార్మికులు, అధికారులు, టెక్నికల్, నాన్ టెక్నికల్ నియామకం చేపట్టాలని కోరారు. ఈ మధ్య కాలంలో చేపట్టిన అధికారుల నియామక విధానంలో మాజీ నేవీ అధికారుల నియామకంలో మేనేజర్ కేడరు చెప్పి ఎజిఎం, జిఎంల వేతనాలు చెల్లించే పద్ధతి కి స్వస్తి పలకాలని అన్నారు. ఇప్పటి చైర్మన్ హేమంత్ ఖత్రితో సహా అనేక మంది నిబంధనలకు విరుద్ధంగా గత చైర్మన్ శరత్ బాబు ఆధ్వర్యంలో అధిక మొత్తంలో జీతాలతో జరిగిన నియామకలపై కాగ్ తప్పుపట్టినా నేటికీ అదే విధంగా నియామకాలు జరపడాన్ని సిఐటియుగా ఖండిస్తూన్నామన్నారు. ఎలాంటి అవినీతికి, ఆశ్రితపక్ష పాతానికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టాలని నరసింగరావు డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలలో షిప్యార్డ్కు వచ్చిన భారీ వర్క్ఆర్డర్ను షిప్యార్డు ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నదో సిఎండి సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ వర్క్ ఆర్డర్ల ఆధారంగా పూర్వ వైభవానికి పుంజుకునే అవకాశం షిప్యార్డుకు వచ్చిందని అన్నారు. సిఎండి తీసుకొనే తప్పుడు నిర్ణయాల వలన షిప్యార్డు నాశనం అవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎఫ్.ఎస్.ఎస్ 5 షిప్పులను, షిప్యార్డులోనే కట్టాలని, ఎల్ అండ్ టి, ఎస్.ఇ.డి.ఎస్ కొచ్చిన్ కు, అలాగే ఫిన్కాంటియరీ సంస్థకు కు ఇచ్చిన ఆర్డర్లు వెనక్కు తీసుకోవాలని నరసింగరావు డిమాండ్ చేశారు.

## పోలింగ్‌లో మహిళా ఓట్లే కీలకం

- వారు ఎవరికి వేశారన్నదానిపై లెక్కలు
- ఎవరికి వారు తమకే అనుకూలమన్న వాదన



హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
మొన్నటి లోక్‌సభకు జరిగిన పోలింగ్‌లో మహిళలే ఎక్కువగా పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో మహిళా ఓటర్లు బారులు తీరారు. లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నిజామాబాద్ లోక్‌సభ స్థానంలో మొత్తం 17,04,867 మంది ఓటర్లకు గాను 12,26,133 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో మహిళలే ఎక్కువగా ఉన్నారు. 6,73,629 మంది స్త్రీలు ఓటు వేయగా, 5,52,465 మంది పురుషులు, 39 మంది ఇతరులు ఓటేశారు. మగవారి కన్నా 1.21 లక్షల మంది స్త్రీలు అత్యధికంగా ఓటు వేయడం అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించనున్నది. నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో 71.92శాతం పోలింగ్ నమోదయ్యింది. లోక్‌సభ ఎన్నికల పర్వం ముగిసింది. ప్రజాతీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. అయితే, పెరిగిన పోలింగ్ శాతం ఏ పార్టీకి ప్రయోజనకరం అన్నది ఇప్పుడు

ఉభయ జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. 2019 ఎన్నికల్లో 68.10 శాతం పోలింగ్ నమోదు కాగా, తాజా సమరంలో 71.92 శాతం ఓటింగ్ నమోదైంది. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. వారు ఏ పార్టీ వైపు మొగ్గితే విజయం వారిదేనని విశ్లేషకులు చెబుతున్నారు. మహిళల మద్దతు తమకే అని కాంగ్రెస్ నేతలు ధీమాగా ఉన్నారు. బీజేపీ నేతలు సైతం గెలుపు తమదేనని చెబుతున్నారు. ఈ క్రమంలో విజయం ఎవరిని వరిస్తుందన్న దానిపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. 2019 ఎన్నికల్లో 68.10 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి 71.92 శాతం ఓటింగ్ నమోదైంది. గత ఎలక్షన్ల కన్నా ఈసారి మూడు శాతం పెరగడం ఎవరికి లాభిస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. మొత్తం 29 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ, ప్రధానంగా బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్యే పోటీ నెలకొంది. పసుపుబోర్డు విషయంలో తమను నమ్మించి వంచించారని రైతాంగంలో తీవ్ర ఆగ్రహం నెలకొంది. ఈ ప్రభావం తాజా ఎన్నికల్లోనూ కనిపించిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇకపోతే బిఆర్ఎస్ గెలుపుకోసం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. పెరిగిన ఓటింగ్ శాతం తమకే అనుకూలమని బీఆర్‌ఎస్ నేతలు చెబుతున్నారు.

## అగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్టు ప్రారంభం



హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండల కేంద్రంలో సీతారాం ప్రాజెక్టు కాలువ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరిశీలించారు.రైతులకు పంటలు పండించుకోవడానికి నీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని ఆగస్టు నెల 15 నాటికి ప్రాజెక్టు ప్రారంభించి లింక్ కెనాల్ ద్వారా నీళ్లు అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.ఏన్కూర్ మండలంలో కొనసాగుతున్న సీతారామ మెయిన్ కెనాల్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నాలుగు పంప్ హౌస్ లు తో పాటు మేజర్ పనులని పూర్తయినయని సీతారామ ప్రాజెక్టు ద్వారా నాగార్జునసాగర్ కు నీరు తరలించి సాగర్ నుంచి వైరా ప్రాజెక్టు తరలింఇస్తామన్నారు. తద్వారా ప్రాజెక్టు కింద ఉన్నటువంటి ఆయకట్టు భూములకు ఈ సంవత్సరం నుంచే నీరు అందిస్తామని అన్నారు.మనకు కృష్ణా జలాలు రాకపోయినా గోదావరి జలాల ద్వారా కృష్ణ ఆయకట్టు క్రింద పంటలకు పండించుకోవడం పాటు వైరా ప్రాజెక్టు ద్వారా త్రాగునీరుతోపాటు ప్రాజెక్ట్ కింద ఉన్న సాగు భూములకు నీరు అందిస్తామన్నారు. అలాగే మధిర, సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని భూములకు లంకా సాగర్ ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామని, ముఖ్యమంత్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టు గురించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నేను ముఖ్యమంత్రి చెప్పమన్నారు.దానికి స్పందించి త్వరగా పూర్తి చేయాలని సీఎం చెప్పారని వారి సూచనలు మేరకు పనులు మొదలు పెట్టామని అన్నారు. రైతులకు కొంత ఇబ్బంది జరిగిన వారికి నేను ఎమ్మెల్యే కలిసి న్యాయం చేయడం జరిగిందని అన్నారు

# గెలుపుపై బిజెపి ధీమా !




హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
ఎన్నకలు తుది దశకు చేరుకుంటున్నాయి. నాలుగు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఇప్పటికే 270 సీట్లు సాధించామన్న ధీమాను హోంమంత్రి అమిత్ షా చెప్పుకొచ్చారు. తమ లక్ష్యం 400 సీట్లు కావడంతో మిగతా మూడు దశల్లో ఆ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అలాగే 75 ఏళ్ల వయో పరిమితి మోడీకి వర్తించదని కూడా చెప్పేశారు. మోడీకి వయసుతో నిమిత్తం లేదని ముందే ప్రకటించారు. అంటే బిజెపి గెలిస్తే 80 ఏళ్ల వరకు ఆయనే ప్రధానిగా ఉంటారని తేల్చేశారు. వేరే పార్టీలో ఇలా ప్రకటించడం అసాధ్యం. బిజెపి ఇద్దరు వ్యక్తుల పెత్తనంలో ఉన్న పార్టీ కనుక..రెండోవాడు అమిత్ షా కనుక వెంటనే ఇలాంటి ప్రకటన చేసేశారు. దీంతో రేపటి ఎన్నికల ఫలితాల తరవాత మోడీయే కొనసాగుతారని స్పష్టం చేశారు. ఎన్‌డి పక్షాలు కూడా ఇదే నిర్ధారణలో ఉన్నారు. మోడీ నాయకత్వంపై ఎవరికీ అనుమానాలు లేవు. ఈ క్రమంలో వారణాసిలో మోడీ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి పరివారంతో పాటు, పాత మిత్రులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యరు. గతంలో ఎప్పుడూ లేని విధంగా మోడీ ఎన్‌డిఎ నేతలను ఆహ్వానించడం విశేషం. బిజెపి సొంతంగా 200 సీట్లు కూడా సాధించదన్న విమర్శల నేపథ్యంలో ఎన్‌డిఎ నేతలను పక్కన పెట్టుకోవడం గమనించవచ్చు. ఒకవేళ అత్తెసరు మెజార్టీ వస్తే ఎన్‌డిఎ భాగస్వాములు కీలకంగా మారుతారు. మరోవైపు దేశంలో ఎన్నికలు కీలకదశకు చేరుకున్న వేళ కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేతలు దూకుడు ప్రదర్శిస్తున్నారు. రాహుల గాంధీ భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రచారం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి చూస్తోందన్న ప్రచారం ఉధృతం చేశారు. రిజర్వేషన్లు ఉండవని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో బిజెపి పునాదులు కదులుతున్నాయని అంటున్నారు. ఇండియా కూటమిదే అధికారం అని చెబుతున్నారు. ఇక దేశంలో బిజెపి బలాలను సమీక్షిస్తే హిమాచల్ దెబ్బ తరవాత, కర్నాకటలో బిజెపికి ఎదురు దెబ్బ తగిలింది. కర్నాటకలో ఓడినా ఆత్మపరిశీలన చేసుకోలేదు. ఓటమికి ఓటర్లు లేదా..కులాలు, మతాలు కారణం కాదు. కేవలం బిజెపి అహంకారపూరిత రాజకీయాలు మాత్రమే అని గుర్తించలేకపోయింది.. అన్ని రాష్ట్రాల్లో పాగా వేస్తున్నామని.. మళ్లీ కేంద్రంలో అధికారం తమదే అన్న అహంకారంతో బిజెపి నేతలు ప్రజల ఆర్తనాదాలు వినిపించుకోవడలేదు. ప్రజల గురించి ఆలోచిచంచడం లేదు. బిజెపికి ఎందుకు ఓటేయాలో అన్న ఒక్క ప్రశ్న వేసుకుని ఇప్పుడు చర్చించుకోవాలి. ఎందుకు ప్రజలు ఆదరిస్తున్నారో..ఎందుకు తిరస్కరిస్తున్నారో గుర్తించాలి. బిజెపి ఏదో ఒరగబెడుతుందన్న భ్రమలో ఆదరించారు. ఏమీ ఒరగబెట్టడం లేదన్న సందర్భంలో ఓడిస్తున్నారు. అందుకే కర్నాటకలో బిజెపి మీద కసితో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఆ తరవాత తెలంగాణలో కూడా అలాగే చేశారు. కాంగ్రెస్ ఏదో ఉద్ధరిస్తుందన్న భ్రమతో కాకుండా..బిజెపిపై కోపంతో ఓటేశారు. అధికర ధరలు, పెట్రో, గ్యాస్ ధరల పెంపు, నిరుద్యోగ సమస్య, జిఎస్టీ వంటి భారాలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. 400 సీట్లు గెలిస్తే ఈ సమస్యపై చర్చిస్తామని బిజెపి మిత్రద్వయం ఎక్కడా చెప్పడం లేదు. గతంతో పోలిస్తే కాంగ్రెస్‌ను విమర్శించడంతోనే ప్రచారం ముగించేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గురించి ఆలోచన చేయడం లేదు. ప్రజలు ఏమనుకుంటున్నారో కూడా గమనించడం లేదు. వీటిపై పరిశీలన చేయడం అవసరం అన్న ధోరణి కానరావడం లేదు. ప్రజల సమస్యలపై చర్చించని పాలకులు తమకు వద్దు అన్న ధోరణిలో కర్నాటక ప్రజలు ఓ హెచ్చరిక చేశారు. ఆ తరవాత కెసిఆర్ తీరుకు నిరసనగా తెలంగాణలో కూడా ఇలాంటి తీర్పే ఇచ్చారు. ఇది ఒక్క బిజెపికే కాదు..ఆయా రాష్ట్రాల్లో పాలన చేస్తున్న అందరికి వర్తిస్తుంది. ప్రజలు తమకు అవకాశం వచ్చినప్పుడే ఉపయోగించుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు ఇవే అంశాలపై

నిలదీస్తున్నారు. ఇడి, సిబిఐలు దాడులు చేసి కేసులు నమోదు చేసి, నేతలను లోపల వేస్తున్నా..గత పదేళ్లలో ఒక్క అవినీతి కేసుల్లో ఒక్కటైనా తేల్చలేదు. ఒక్కరిపైనా శిక్షపడలేదు. నిజంగానే అవినీతి, అక్రమాలపై కేసులు పెట్టాల్సి వస్తే బిజెపి నుంచే మొదలు పెట్టాలి. కర్నాటకలో అక్రమాలకు పాల్పడ్డ వారిపైనా కేసులు పెట్టాలి. ఆదానీ అంబానీ వ్యవహారంలో మోడీ నిజాయితీని నిగ్గు తేల్చాలి. ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలపై చర్చ పెట్టాలి. సాగుచట్టాలను తీసుకుని వచ్చినప్పుడు కూడా మోడీ నిరంకుశంగా వ్యవహరించారు. బహుశా నియంతల పాలనలో కూడా ఇంతగా దారుణాలు జరిగి ఉండవు. ప్రజాస్వామ్యం లో నియంతృత్వం పనికారాదు. తెలంగాణ, ఎపిల్లోనూ పాలకులు నియంతలుగా మారారు. వేధింపులతో ప్రత్యర్థులను దెబ్బతీసే కుట్రలకు పాల్పడ్డారు. ఫలితంగగా తెలంగాణలో కెసిఆర్ నియంతృత్వాన్ని ప్రజలు ఓటుతో దెబ్బకొట్టారు. ఇవన్నీ గమనించి పాలకులు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజలు ప్రతీకార రాజకీయాలను ప్రజలు సహించబోరని గుర్తించాలి. ఇకపోతే భారత్‌ను బ్రహ్మాండంగా నడిపిస్తున్నామని బాకాలు ఊదుకుంటున్న బిజెపి నేతలు తమ విధానాలు పునసస్సమీక్షించుకోవాల్సిందే. ప్రజలు కోరుకుంటున్నదేదో గుర్తించాలి. ప్రజలకు భారంగా మారిన జిఎస్టీ, పెట్రో, గ్యాస్ ధరలను తగ్గించాలి. ఉచిత పథకాలను అటకెక్కించాలి. కుట్ర రాజకీయాలు పక్కన పెట్టాలి. భారతీయ జనతా పార్టీలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరించాలి. మోడీ తన నిరంకుశ విధానాలను పార్టీలో చర్చించే అవకాశం ఇవ్వాలి. అదానీ.. అంబానీలకు లక్షల కోట్లు కట్టబెట్టేస్తున్నారని.. దర్యాప్తు సంస్థల్ని విపరీతంగా వాడేస్తున్నారని.. వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారన్న ఆరోపణలు మోడీ మీద అభిమానాన్ని కాస్తా దెబ్బతీస్తోంది. ఇవన్నీ గుర్తించకుంటే పుట్టి మునగడం ఖాయం.మరో మూడు దశల ఎన్నికలకు కీలకంగా ఉన్న తరుణంలో బిజెపి స్పష్టమైన ఆర్థిక విధానాలు ప్రకటించాలి. ఎదుటి పక్షాలపై విమర్శలు పక్కన పెట్టి ఈ పక్షం రోజులు ప్రజలకు పారదర్శక విధానాలపై ప్రకటనలు చేస్తే మంచిది.

# ఎన్నికల అనంతర ఘటనలు దారుణం

**దారుణాల వెనక ఎవరున్నా కఠినంగా శిక్షించాలి**

హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
ఓటరు తీర్పు ఇవిఎంలలో నిక్షిప్తమైంది. ఫలితాల వెల్లడి వరకు సంయమనం పాటించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ముఖ్య బాధ్యత. ఎన్నికల అనంతరం ఘర్షణలు వాంఛనీయం కాదు. ఏ పార్టీ వారైనా ఇలాంటి ఘటనలతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయరాదు. దాడులు, దహనాలు, తగులబెట్టడాలు క్షమించరాని నేరం. ఇందులో ఏ పార్టీ వారు ఉన్నా కఠినంగా శిక్షించాల్సిందే. గతంలో ఎప్పుడూ లేనంతగా ఎపిలో సుమారు 82శాతం పోలింగ్ జరగడం విశేషం. అలాగే సంక్రాంతి పండగకు తరలివచ్చినట్లుగా ఓటర్లు ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చి ఓటేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. రాష్ట్రంలో భిన్న వాతావరణం ఉందని, చాలా చోట్ల తీవ్ర ఎండలు లేదంటే పిడుగులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ, పోలింగ్ కేంద్రాల వద్ద సరైన సదుపాయాలు లేకున్నా... ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడం గమనించాం. ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల ఉన్న విశ్వాసాన్ని, గౌరవాన్ని, చైతన్యాన్ని ఇది తెలియజేస్తుంది. ఎన్నికల యజ్ఞంలో కీలక ఘట్టమైన పోలింగ్ సోమవారం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ, 175 శాసనసభ స్థానాల్లో కొన్ని హింసాత్మక సంఘటనలు, అక్కడక్కడ కొద్దిపాటి ఉద్రిక్తతలు మినహా ఓటింగ్ సజావుగా జరిగింది. అయితే ఎన్నికల అనంతర హింస కూడా ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి ఘటనలు మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు, పార్టీలు సంయమనంతో ఉండాలి. ఎక్కడా రీపోలింగ్ అవసరం ఉండకపోవచ్చని ఎన్నికల సంఘం ప్రాథమికంగా పేర్కొన్నట్లుగానే జరిగింది. ఇవిఎంల మొరాయింపు, తమ ఓట్లు జాబితాల్లో లేవన్న ఫిర్యాదులు గతంతో పోల్చితే తక్కువే. ఎ.పి. వ్యాప్తంగా 4.14 కోట్ల ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోగా, మహిళా ఓటర్లు 2.10 కోట్లు కాగా పురుషులు 2.02 కోట్లు. పురుషుల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం ఒక విశేషం కాగా పోలింగ్ కేంద్రాల వద్ద స్త్రీలు బారులు తీరడం అంతకంటే పెద్ద విశేషం. పోలింగ్ సమయం సాయంత్రం ఆరు గంటలకు ముగియగా, అప్పటికి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశాన్ని కల్పించించారు. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 3,500 పోలింగ్ కేంద్రాల్లో క్యూలో ఉన్న వారి ఓటింగ్ పూర్తయ్యేసరికి రాత్రి పదిగంటలు దాటింది. కొన్నిచోట్ల అర్థరాత్రి 12 గంటల వరకు ఓటేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో 78.41 శాతం ఓట్లు పోలయ్యాయి. 2019లో 79.64 శాతం పోలింగ్ నమోదైంది. ఇప్పుడు 82శాతం ఓటింగ్ జరిగింది. గతం కంటే పోలింగ్ శాతం భారీఆ పెరిగింది. ఇది ఎవరికి అనుకూలమో అన్నది ఓట్ల లెక్కింపు రోజు తెలుస్తుంది. పోలింగ్ పెరగడం రాష్ట్రంలో ప్రభుత్వ మార్పునకు సంకేతమని టిడిపి కూటమి చెబుతుండగా, పథకాల లబ్దిదారులు ఓటెత్తారని వైసిపి విశ్లేషిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ తమకు అనుకూలమంటే, పట్టణాల్లో తమకే అనుకూలం అని ఊహాగానాలు చేస్తున్నారు.

ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాల్లో 2,387 మంది, లోక్‌సభ స్థానాల్లో 454 మంది పోటీ చేస్తున్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న చేపడతారు. పోలింగ్ ముగిసినప్పటికీ ఫలితాలు వెల్లడి కావడానికి, తమ భవితవ్యం తేలడానికి అభ్యర్థులు, పార్టీలు ఇంకా మూడు వారాలు వేచి చూడాలి. అప్పుడే ఓటరు తీర్పు బహిర్గతమవుతుంది. రాష్ట్రంలో వైసిపి, టిడిపి,జనసేనాబిజెపి కూటమి, కాంగ్రెస్, వామపక్షాలు, ఆప్, ఇండియా వేదిక అభ్యర్థులు పోటీలో ఉన్నారు. త్రిముఖ పోటీ ఉండటంతో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. అయితే పోస్టల్ బ్యాలెట్ విషయంలోనూ తీవ్ర లోపాలు కనిపించాయి. పోలింగ్ రోజున అనంతపురం, మాచర్ల, తెనాలి సంఘటనలపై సీరియస్‌గా తీసుకున్నట్లు ఇ.సి. వెల్లడించింది. ఎ.పి. వ్యాప్తంగా పోలింగ్ సందర్భంగా 120 హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయనీ తెలిపింది.

# అసిస్టెంట్ సెక్షన్ అధికారుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**ఈ నెల 20 నుండి 25వ తేది వరకు 27 మంది అధికారులు జిల్లాలోని రేగొండ, మహాదేవపూర్, భూపాలపల్లి, కాటారం, గన్ పూర్ మండలాల్లో పర్యటన**

హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం మన జిల్లాకు వస్తున్నారని, ఎలాంటి లోటు పాట్లు రాకుండా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. బుధవారం ఐడిఓసి మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేది వరకు కేంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా పంచాయతి రాజ్ శాఖల అధికారులతో పర్యటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 మంది అధికారులు 5 రోజుల పాటు జిల్లాలోని భూపాలపల్లి మండలం గొర్లవీడు,కాటారం మండలం గంగారం, మహాదేవపూర్ మండలం కాళేశ్వరం, రేగొండ మండలం కొడవటంచ, గన్ పూర్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ అభివృద్ధి పథకాలప అధికారుల బృందం అధ్యయనం చేయనున్నారని అన్నారు. అదే గ్రామాల్లో అధికారులు బస చేయాల్సి ఉన్నందున, బస చేసేందుకు అలాగే భోజన సౌకర్యాలు కల్పనలో ఎలాంటి లోటు పాట్లు రాకుండా ఏర్పాటు చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు.ఇతర రాష్ట్రాల నుండి అధికారులు వస్తున్నారని మన ప్రాంతం పై వారికి అవగాహన తక్కువగా ఉంటుందని ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. గ్రామాల్లో పరిశీలించే అంశాలపై ఎంపిడిఓలు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అధికారుల బృందానికి చూపించాలన్నారు. ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు తదితర అంశాలను పరిశీలించే అవకాశం ఉన్నందున అధికారులు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ పర్యటన పర్యవేక్షణకు డిపిఓ నారాయణరావును నోడల్ అధికారిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్‌మేనేజర్ కుమార్ స్వామి, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇస్మార్ట్ టీజర్ విడుదల

హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో 2019లో 'ఇస్మార్ట్ శంకర్' సినిమా పెద్ద విజయం సాధించింది. అటు రామ్ కీ, ఇటు పూరి జగన్ కి ఆ సినిమా ఒక పెద్ద బ్రేక్ ఇవ్వటమే కాకుండా, ఎన్నాళ్ళ నుండో విజయం కోసం ఎదురు చూస్తున్న పూరి జగన్ ఆ సినిమాతో మళ్ళీ ఫార్మ్ లోకి వచ్చారు. ఆ సినిమాలో రామ్ తెలంగాణ యాస మాట్లాడి ఒక మాస్ పాత్రలో ప్రేక్షకులని ఎంతగానే ఆకట్టుకున్నారు. పూరి జగన్ ఆ సినిమాలో రామ్ కి ఎంత హైప్ ఇవ్వాలో అంత ఇచ్చి, రామ్ కెరీర్ లో 'ఇస్మార్ట్ శంకర్' ఒక మరపురాని చిత్రంగా మలిచారు. మళ్ళీ ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఇప్పుడు ఆ సినిమాకి సీక్వెల్ గా 'డబుల్ ఇస్మార్ట్' అని సినిమా చేస్తున్నారు. ఈ సినిమా ఇప్పుడు చిత్రీకరణ దశలో వుంది, రామ్ పోతినేని పుట్టినరోజు సందర్భంగా ఆ సినిమా నుండి ఒక టీజర్ ను విడుదల చేశారు. రామ్ కి ఈ 'డబుల్ ఇస్మార్ట్' మళ్ళీ ఒక మంచి బ్రేక్ ఇస్తుందని అనుకుంటున్నారు. ఎందుకంటే 'ఇస్మార్ట్ శంకర్' తరువాత రామ్ సినిమాలు అంతగా బాక్స్ ఆఫీస్ దగ్గర నడవలేదు. ఇప్పుడు ఈ 'డబుల్ ఇస్మార్ట్' పైనే ఆశలు పెట్టుకున్నారు. ఇంకో పక్క దర్శకుడు పూరి జగన్నాథ్ కూడా ఈ సినిమాతో మళ్ళీ విజయం సాధించాలని చూస్తున్నారు. అందుకనే ఈ సినిమాపై దృష్టి పెట్టి ఎలా అయినా మళ్ళీ ఫార్మ్ లోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు ఈ సినిమానుండి విడుదలైన టీజర్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్ అవుతోంది. ఒక్క తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ టీజర్ విడుదలైంది. బాలీవుడ్ కి చెందిన సంజయ్ దత్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తుండగా, కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది.



# తారక్ పుట్టిన రోజు కానుక

**20న దేవర ఫస్ట్ సింగిల్ లాంచ్**





హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్టులలో 'దేవర'ఒకటి. స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే మే 20న తారక్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లాంఛ్ చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్ ఇచ్చింది టీ సిరీస్ సౌత్.ఎన్టీఆర్ పుట్టిన రోజున దేవర సినిమా నుంచి మొదటి పాట వస్తుందని అభిమానులు అంతా ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. అయితే హోప్స్‌కి మరింత మసాలా యాడ్ చేస్తూ.. తాజాగా సాలిడ్ పోస్ట్ పెట్టింది టీ సిరీస్ సౌత్. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను త్వరలోనే అనౌన్స్ చేయనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా వస్తున్న అంటూ దేవర డైలాగ్‌ను పోస్ట్ చేసింది. దీంతో తారక్ బర్త్ డే రోజు ఫస్ట్ సింగిల్ రానున్నట్లు తెలుస్తుంది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ ÷న్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె నిర్మిస్తున్నారు.

# కల్కి మ్యూజిక్ డైరెక్టర్‌కు బర్త్‌డే విషెస్




హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
టాలీవుడ్ మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా సినిమాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ తో తెరకెక్కిస్తున్న చిత్రం కల్కి 2898 ఏడీ . సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని టాప్ బ్యానర్ వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోంది. మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగ్రా మారాయి. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్న సంతోష్ నారాయణన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. మా సంగీత తాంత్రికుడు సంతోష్ నారాయణన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు. అతి త్వరలో ఆయన సంగీత ప్రపంచాన్ని ఆస్వాదించే వరకు వేచి ఉండలేకపోతున్నాం.. అంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కల్కి 2898 ఏడీ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేస్తున్నారని తెలిసిందే. ఈ మూవీలో బాలీవుడ్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటిస్తుండగా.. బీటౌన్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. నాగ్ అశ్విన్ అండ్ ప్రభాస్ టీం రీసెంట్‌గా ఇటలీలోని సర్దినియా ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే సూపర్ స్టైలిష్ పాటను చిత్రీకరించారని తెలిసిందే.

# గేమ్ ఛేంజర్ షూట్ పూర్తి చేసే పనిలో రామ్‌చరణ్




హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
చాలా రోజులుగా సెట్స్‌పై ఉన్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. సినీ ప్రేమికులు... అభిమానులు ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడం.... అందులోనూ శంకర్ దర్శకత్వం వహిస్తున్న సినిమా అంటే... అందులో భారీ హంగులు ఖాయం. వాటిని పక్కాగా తెరపైకి తీసుకు రావడంలో ఏమాత్రం రాజీపడరు శంకర్. అందుకే ఈ సినిమా చిత్రీకరణ ఆలస్యమవుతూ వచ్చింది. కొంతకాలంగా ఈ సినిమాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు రామ్‌చరణ్. శరవేగంగా చిత్రీకరణ సాగుతోంది. తుదిదశకు చేరుకున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇటీవలే రామోజీ ఫిల్మ్‌సిటీలో కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కించారు. ప్రస్తుతం నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రామ్‌చరణ్‌తోపాటు, ఇతర తారాగణంపై సన్నివేశాల్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో రామ్‌చరణ్ సరసన కియారా అడ్వాణీ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ నెలలోనే ఈ సినిమా చిత్రీకరణని పూర్తి చేసి, వచ్చే నెల నుంచి కొత్త సినిమా చిత్రీకరణ కోసం రంగంలోకి దిగనున్నారు రామ్‌చరణ్. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందనున్న ఆ సినిమా ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. 'గేమ్‌ఛేంజర్' పూర్తయిన వెంటనే, కొత్త సినిమాకి తగ్గట్టుగా లుక్ మార్చుకుని, ఆ వెంటనే సెట్‌లోకి అడుగు పెట్టనున్నారు.

# నాని సరిపోదా శనివారం మూవీ


వారంలో ఒక్క రోజు మాత్రమే తనలోని కోపాన్ని చూపించే సూర్య అనే యువకుడిగా తెరపై సందడి చేయనున్నాడు... నాని. కోపానికి ఆ ఒక్క రోజే ఎందుకో తెలియాలంటే మాత్రం 'సరిపోదా శనివారం' చూడాల్సిందే. నాని కథానాయకుడిగా... వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ప్రియాంక మోహన్ కథానాయిక. డి.వి.వి.దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పతాక సన్నివేశాల్ని హైదరాబాద్‌లో తెరకెక్కిస్తున్నారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన భారీ సెట్‌లో... నాని, ఇతర తారాగణంపై పోరాట ఘట్టాల్ని చిత్రీకరిస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. 'నాని మునుపెన్నడూ చేయని సూర్య అనే ఓ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఆగస్టు 29న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ'ని ఓ ప్రకటనలో స్పష్టం చేశాయి. ఎస్.జె.సూర్య, సాయికుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, ఛాయాగ్రహణం: మురళి.జి, కూర్పు: కార్తీక శ్రీనివాస్, పోరాటాలు: రామ్ లక్ష్మణ్.



# ఫ్రీజింగ్ ఎగ్స్‌పై తప్పుడు వార్తలు


**అసమనం వ్యక్తం చేసిన నటి మెహరీన్**

హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
తన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని నటి మెహరీన్ పిర్జాదా మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా వారు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కోరారు. ఇటీవల ఆమె 'ఎగ్ ఫ్రీజింగ్' గురించి వివరిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. దానిపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు రాశాయి. తాజాగా ఈ విషయంపై స్పందించిన మెహరీన్.. అసహనం వ్యక్తం చేశారు. 'కొన్ని మీడియా సంస్థల్లో పనిచేసే వారు వారి వృత్తిని గౌరవించాల్సిన అవసరం ఉంది. అర్థం చేసుకుని వార్తలను ప్రచురించండి. తప్పుడు సమాచారాన్ని ప్రజలకు అందించడం అనైతికమే కాదు.. చట్ట విరుద్ధం. ఇటీవల నేను పెట్టిన 'ఫ్రీజింగ్ ఎగ్స్' పోస్ట్‌పై కొందరు రకరకాల వార్తలు రాశారు. నేను ధైర్యం చేసి ఈ విషయం గురించి మాట్లాడాను. ఫ్రీజింగ్ ఎగ్స్ కోసం అమ్మాయిలు గర్భవతులు కావాల్సిన అవసరం లేదు. బాధ్యతయుతమైన సెలబ్రిటీగా కొందరికి దీని గురించి అవగాహన కల్పించడం కోసం పోస్ట్ పెట్టాను. పిల్లలు అప్పుడే వద్దని భావించే తల్లి దండ్రులకు ఎగ్ ఫ్రీజింగ్ పద్ధతి ఉపయోగపడుతుంది. దీని గురించి తెలియకుండా మీ స్వార్థం కోసం తప్పుడు కథనాలు రాశారు. నేను ప్రెగ్నెంట్ అని ప్రచారం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి వార్తలకు ఫుల్‌స్టాప్ పెట్టకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. నాపై పెట్టిన పోస్ట్‌లను తొలగించండి. బహిరంగ క్షమాపణలు చెప్పండి' అని మెహరీన్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. నెటిజన్లు ఆమెకు సపోర్ట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.



# హార్దిక్ కోసం గంభీర్-పీటర్సన్ గొడవ: ముదురుతున్న వివాదం

హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యకు మద్దతు ఇస్తూ గౌతమ్ గంభీర్ తనపై చేసిన ఘాటు వ్యాఖ్యలకు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ స్పందించాడు. గంభీర్ చెప్పింది అక్షరాలా నిజమే అని, తానొక చెత్త కెప్టెన్ అంటూ పీటర్సన్ ఒప్పుకున్నాడు. దీంతో హార్దిక్ కారణంగా గంభీర్-పీటర్సన్ మధ్య వివాదం ముదురుతోంది. అసలేం జరిగిందంటే.. ట్రేడింగ్‌లో హార్దిక్ గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌కు వచ్చిన విషయం తెలిసిందే. అంతేగాక రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు అందుకున్నాడు. కానీ ముంబైను ప్లేఆఫ్స్‌కు చేర్చలేకపోయాడు. దీంతో హార్దిక్‌పై కొందరు అభిమానులతో పాటు కొందరు మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. అందులో కెవిన్ పీటర్సన్‌తో పాటు దక్షిణాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ కూడా ఉన్నాడు. అయితే హార్దిక్‌ను విమర్శిస్తున్న వాళ్లపై గంభీర్ స్పందించాడు. అంతేగాక పీటర్సన్, డివిలియర్స్ పేర్లను ప్రస్తావిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. "విమర్శకులు తరుచూ ఏదో ఒకటి చెబుతుంటారని, వాళ్ల పనే అది. జట్టు ప్రదర్శన ఆధారంగా కెప్టెన్సీ గురించి విశ్లేషించాలి. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మెరుగైన ప్రదర్శన చేసి ఉంటే సీన్ మరోలా ఉండేది. హార్దిక్‌ను ప్రశంసిచేవారు" "ముందుగా.. హార్దిక్ గుజరాత్ నుంచి ముంబై గూటికి ఈ సీజన్‌లోనే చేరుకున్నాడని గుర్తుంచుకోండి. అతని కాస్త సమయం ఇవ్వాలి. అంతేకానీ, ప్రతి రోజు, ప్రతి మ్యాచ్, ప్రతి షాట్‌ను జడ్జ్ చేయడం సరికాదు. హార్దిక్‌ను విమర్శించే ఏబీ డివిలియర్స్, కెవిన్ పీటర్సన్ కెప్టెన్సీ రికార్డు ఎలా ఉంది? వాళ్లు సారథిగా ఏం గొప్పలు సాధించారు? ఇతర కెప్టెన్ల కంటే చెత్త రికార్డు కలిగి ఉన్నారు" అని గంభీర్ అన్నాడు. దీనికి పీటర్సన్ ట్విటర్ వేదికగా రియాక్ట్ అయ్యాడు. గంభీర్ విమర్శించిన వీడియోకు పీటర్సన్ రిప్లై ఇచ్చాడు. 'గంభీర్ చెప్పిన విషయంలో తప్పు లేదు, నేను భయంకరమైన కెప్టెన్' అని పీటర్సన్ పేర్కొన్నాడు. కాగా, ఐపీఎల్-2024లో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో నాకౌటైన తొలి జట్టుగా ముంబై నిలిచింది.






# వచ్చే ఏడాదిలో ఎలా ఆడాలో ఆర్సీబీకి ఇదో గుణపాఠం




హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
ఐపీఎల్-2024లో లీగ్ స్టేజ్ క్లైమాక్స్‌కు చేరుకుంది. మరో రెండు రోజుల్లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించే జట్లు తేలనున్నాయి. ఇప్పటికే కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ తదుపరి దశకు క్వాలిఫై అయిన విషయం తెలిసిందే. మిగిలిన రెండు స్థానాల కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ పోటీపడుతున్నాయి. ఎస్ఆర్‌హెచ్‌కు మెరుగైన అవకాశాలు ఉన్నాయి. ఇక ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై కావాలంటే సీఎస్కేతో జరగనున్న మ్యాచ్‌లో తప్పక విజయం సాధించాలి. కేవలం గెలిస్తే సరిపోదు, ఛేదన అయితే 18.1 ఓవర్లలోపు, ఢిఫెన్స్ చేయాల్సి వస్తే 18 పరుగుల తేడాతో నెగ్గాలి. అయితే గత నెలలో పేలవ ప్రదర్శనే ఆర్సీబీ కొంపముంచిందని మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అన్నాడు. ఈ సీజన్‌లో బెంగళూరు వరుసగా ఆరు ఓటములు చవిచూసిన విషయం తెలిసిందే. "ఆర్సీబీ చెత్తగా ఆడి వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఓడింది. టోర్నీలో దాదాపు నెల రోజుల పాటు విజయాన్ని అందుకోలేకపోయింది. అందుకే సమీకరణాల్లో వెనుకబడ్డారు. అయితే ఆ తర్వాత సత్తాచాటి వాళ్లు సాధించిన గొప్ప పునరాగమనాన్ని మెచ్చుకోవాలి. కానీ బెంగళూరు ప్లేఆఫ్స్ అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. వచ్చే ఏడాదిలో ఎలా ఆడాలో ఆర్సీబీకి ఇదో గుణపాఠం. భారత ప్లేయర్లకు వాళ్లు అండగా నిలవాలి" " భారత ఆటగాళ్లకు మద్దతు ఇచ్చిన కేకేఆర్ ప్రస్తుతం టాప్‌లో ఉంది. రాజస్థాన్ రాయల్స్‌ది కూడా అదే తరహాలో ఉంది. ఆర్సీబీ కూడా భారత ప్లేయర్లను తీసుకురావాలి. వాళ్లకి శిక్షణ ఇచ్చి సానబెట్టాలి. వాళ్లకు అండగా నిలవాలి. ఆర్సీబీకి విదేశీ ప్లేయర్లపై మక్కువ ఎక్కువ. మాక్స్‌వెల్ వంటి స్టార్లు లేకుండా ఎలా గెలవాలో బెంగళూరు ఇప్పుడు నేర్చుకుంటుంది. అయితే భారత ప్లేయర్ల కోసం పెట్టుబడి పెడితేనే, ఆర్సీబీ కప్‌ను గెలుస్తుంది" అని మహ్మద్ కైఫ్ అన్నాడు. ఈ సీజన్‌లో అట్టర్ ఫ్లాప్ అయిన మాక్స్‌వెల్ తుదిజట్టులో నుంచి చోటు కోల్పోయాడు. మాక్సీ లేకుండానే ఆర్సీబీ విజయాలతో హోరెత్తిస్తోంది.

# నేను ఆడుంటే ప్లేఆఫ్స్‌కు వెళ్లేవాళ్లం

హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
ల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో ఆడుంటే.. ఢిల్లీ ప్లేఆఫ్స్‌కు చేరేదన్నాడు. తన వల్లే ఢిల్లీ గెలుస్తుందని కాదని, ఇంకాస్త మెరుగైన అవకాశాలు ఉండేవని చెబుతున్నా అన్నాడు. ఐపీఎల్ 2024లో మూడుసార్లు స్లో ఓవర్ రేట్ నమోదు చేసినందుకు పంత్‌పై ఒక మ్యాచ్ నిషేధం పడింది. దీంతో బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో అతడు ఆడలేదు. ఆ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ ఢిల్లీ జట్టుకు సారథ్యం వహించాడు. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 47 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఐపీఎల్ 17వ సీజన్‌లో తన చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ గెలిచింది. లక్నోను చిత్తు చేసిన ఢిల్లీ.. 14 పాయింట్లతో ప్రస్తుతం పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తమ చివరి మ్యాచుల్లో ఘోరంగా ఓడితేనే ఢిల్లీకి ప్లేఆఫ్స్‌కు చేరేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో లక్నో మ్యాచ్ అనంతరం పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మా ప్లేఆఫ్స్ అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయి. ఒకవేళ బెంగళూరుతో మ్యాచ్‌లో నేను ఆడుంటే.. నాకౌట్‌కు చేరేవాళ్లమేమో. అంటే నా వల్లే ఢిల్లీ టీమ్ గెలుస్తుందని కాదు. ఇంకాస్త మెరుగైన అవకాశాలు ఉండేవని అంటున్నా. బెంగళూరు మ్యాచ్‌లో ఓడిపోవడం మా పరిస్థితిని సంక్లిష్టంగా మార్చింది. ఆ మ్యాచ్‌లో మా ప్లేయర్స్ అద్భుతంగానే పోరాడారు. కానీ పరాజయం తప్పలేదు. లక్నోను ఓడించి రేసులోకి వచ్చాం. ఇక ఆ దేవుడి చేతుల్లోనే అంతా ఉంది' అని రిషబ్ పంత్ అన్నాడు. కోల్‌కతా, రాజస్థాన్ ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరగా.. మిగిలిన ఎండు స్థానాల కోసం ఐదు టీమ్స్ పోటీ పడుతున్నాయి.




## నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే నిర్దోషి

### రేప్ కేసులో నేపాల్ క్రికెటర్‌కు ఊరట



హైదరాబాద్,మే15(అక్షరం న్యూస్:
అత్యాచారం కేసులో నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే నిర్దోషి అని తేలింది. సందీప్ లామిచానేపై దాఖలైన అత్యాచారం కేసులో పటాన్ హైకోర్టు తుది తీర్పును వెలువరిస్తూ.. అతడిని నిర్దోషిగా ప్రకటిస్తూ గత తీర్పును తోసిపుచ్చింది. కాగా.. అతను టీ20 ప్రపంచ కప్ 2024 కోసం నేపాల్ తరుపున ఆడనున్నాడు. పటాన్ హైకోర్టు అధికార ప్రతినిధి తీర్థరాజ్ భట్టారాయ్ ప్రకారం.. సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంటూ బెంచ్ నిర్ణయాన్ని తోసిపుచ్చింది. కాగా.. లమిచానేకు ఈ ఏడాది ప్రారంభంలో ఖాట్మండు జిల్లా కోర్టు 8 ఏళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా.. రూ. ఐదు లక్షల జరిమానా విధించింది. సందీప్ ఓ యువతి అత్యాచారానికి పాల్పడ్డాడని.. 2022 జనవరి 10న జస్టిస్ శిశిర్ రాజ్ ధాకల్‌తో కూడిన సింగిల్ బెంచ్ అతన్ని దోషిగా నిర్ధారించింది.కాగా.. జిల్లా కోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ క్రికెటర్‌తో పాటు ప్రభుత్వ న్యాయవాది హైకోర్టును ఆశ్రయించారు. ఆ తరువాత 2023 నవంబర్ 4న ఖాట్మండు జిల్లా కోర్టు క్రికెటర్‌ను కస్టడీకి తీసుకుని విచారణ తర్వాత సుందరాలోని సెంట్రల్ జైలుకు పంపాలని ఆదేశించింది. కానీ, 2024 జనవరి 12న హైకోర్టు న్యాయమూర్తులు ధృవరాజ్ నందా, రమేష్ ధాకల్ విచారణ కొనసాగుతుండగానే బెయిల్‌పై విడుదల చేశారు. బెయిల్ పై విడుదలకు రూ.20 లక్షలు ఇవ్వాల్సి వచ్చింది. అయితే, కోర్టు అతనిని విదేశాలకు వెళ్లకుండా నిషేధించింది. అతను ఖాట్మండు నుండి బయటకు వెళితే మొదట పోలీసులకు తెలియజేయాలని ఆదేశించింది. మరోవైపు.. విదేశీ ప్రయాణాలపై నిషేధం ఉండటంతో లమిచానే సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ క్రమంలో.. ఫిబ్రవరి 27న జస్టిస్ సప్న ప్రధాన్ మల్లా, కుమార్ చడల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ క్రికెట్ ఆడేందుకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది.

## పాకిస్తాన్ క్రికెట్ బోర్డుపై మాజీ చైర్మన్ రమీజ్ రజా అసంతృప్తి



హైదరాబాద్,మే15 (అక్షరం న్యూస్:
టీ20 వరల్డ్ కప్ 2024కి జట్టును ప్రకటించడంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మాజీ చైర్మన్ రమీజ్ రజా అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా.. మెగా టోర్నీకి సమయం తక్కువగా ఉంది. ఈ క్రమంలో.. పాకిస్తాన్ జట్టును ఇంకా ప్రకటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. మంగళవారం బంగ్లాదేశ్ కూడా తన జట్టును ప్రకటించిందని తెలిపారు. కాగా.. పాకిస్తాన్ జట్టు ఐర్లాండ్‌లో పర్యటిస్తుంది.కాగా.. అనంతరం మే 22న నాలుగు మ్యాచ్‌ల టీ20 ఇంటర్నేషనల్ సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ క్రమంలో.. రమీజ్ రజా ఇంకా జట్టును ప్రకటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటగాళ్లంతా విచారణలో ఉన్నారని తెలిపారు. రమీజ్ రజా తన యూట్యూబ్ ఛానెల్‌లో పీసీబీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీ20 ప్రపంచకప్‌కు జట్టును ఇంకా ప్రకటించని ఏకైక జట్టు పాకిస్తాన్ మాత్రమేనని అని పేర్కొన్నారు. 20 జట్లలో 19 జట్లు తమ జట్టులను ప్రకటించాయని.. పాకిస్తాన్ ఎందుకు ప్రకటించలేదో అర్థం కావడం లేదన్నారు.అయితే.. పాకిస్తాన్ జట్టులో కొందరు బౌలర్లు ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోందని రమీజ్ రజా అన్నారు. హసన్ అలీ ప్రదర్శన పేలవంగా ఉంది.. మహ్మద్ అమీర్ ప్రదర్శన కూడా బ్యాడ్ గా ఉంది. షాహిద్ అఫ్రిది బౌలింగ్ లో ఎలా రాణిస్తాడనేది సందేహంగా ఉందని.. పీసీబీ త్వరగా ప్రపంచకప్ జట్టును ప్రకటించాలని రమీజ్ రజా కోరారు. మరోవైపు.. ఐర్లాండ్‌పై బాబర్ అజామ్ స్ట్రైక్ రేట్ అద్భుతంగా ఉందని, ఈ ఇన్నింగ్స్‌లో బాగా ఆడినట్లు రమీజ్ చెప్పుకొచ్చాడు. కాగా.. సామ్ అయూబ్ అనుకున్నంత స్థాయిలో రాణించలేదని.. జట్టుకు శుభారంభం ఇవ్వడంలో విఫలమయ్యాడని తెలిపారు.

## ఫ్రీగా టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు చూడొచ్చు!

హైదరాబాద్,మే15 (అక్షరం న్యూస్:
మరో 17 రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ మహా సమరానికి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మొత్తం 20 దేశాల మధ్య ఈసారి టీ20 ప్రపంచకప్ జరగనుంది. బరిలో దిగే జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. టీమిండియా తమ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లన్నీ అమెరికాలో ఆడనుంది. గ్రూప్-ఏలో ఇండియా, పాకిస్థాన్‌తో పాటు ఐర్లాండ్, కెనడా, యూఎస్ఏ ఉన్నాయి. భారత కాలమాన ప్రకారం రాత్రి 8 గంటలకు మన గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా మొదటి మ్యాచ్‌ను ఆడనుంది. స్థానికంగా ఉదయం 9.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. జూన్ 9న పాకిస్థాన్‌తో, జూన్ 12న ఆతిథ్య జట్టు అమెరికాతో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్‌లన్నీ న్యూయార్క్ వేదికగా జరగనున్నాయి. జూన్ 15న కెనడాతో భారత్ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఫ్లోరిడా వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ స్థానికంగా ఉదయం 10.30 గంటలకు మొదలవుతుంది. లీగ్ స్టేజ్‌లో క్వాలిఫై అయిన అనంతరం టీమిండియా సూపర్-8 దశలో అడుగుపెడుతుంది. ఇక భారత్ కోసం ఐసీసీ స్పెషల్ ఏర్పాట్లు చేసింది. టీమిండియా సెమీఫైనల్‌కు చేరితే గయానాలో మ్యాచ్ జరుగుతుందని ఐసీసీ ప్రకటించింది. సూపర్-8లో టాప్-4లో నిలిస్తే జూన్ 27న జరిగే సెమీస్‌లో భారత్ పాల్గొంటుందని చెప్పింది. జూన్ 26న ట్రినిడాడ్‌లో ఆరంభమయ్యే తొలి సెమీస్‌తో పోలిస్తే రెండో సెమీస్‌ను భారత కాలమానానికి అనుగుణంగా ఏర్పాటు చేసింది. ఈ మ్యాచ్ రాత్రి 8.30కు మొదలు కానుంది. కాగా, సెమీస్‌కు రిజర్వ్ డే లేదు. కానీ మ్యాచ్ పూర్తి చేసేందుకు నాలుగు గంటల అదనపు సమయం ఉంటుంది. అయితే క్రికెట్ అభిమానులకు డిస్నీ హాట్‌స్టార్ గుడ్‌న్యూస్ చెప్పింది. టీ20 వరల్డ్ కప్ ప్రపంచకప్‌ను మొబైల్స్‌లో ఫ్రీగా చూడొచ్చని వెల్లడించింది. ఫోన్‌లో వీక్షించడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. బాలీవుడ్ ప్రముఖ నటుడు కార్తీక్ ఆర్యన్‌తో ఫ్రీ పోస్టర్‌ను హాట్ స్టార్ రిలీజ్ చేసింది. 'ఫ్రీ ఫర్ ఆల్.. హర్ మ్యాచ్ హర్ బాల్' అని క్యాప్షన్ దానికి రాసుకొచ్చింది.

## కోరం.పుల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్....



**భద్రాద్రి కొత్తగూడెం / ఎల్లందు / మే 16 / అక్షరం న్యూస్ :** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య దశదిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , మహబుబబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ , పార్లమెంట్ ఎన్నికల కమిటీ కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల ప్రసాద్ ,మహాబూబబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి ,జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు వివిధ హెూదాల్లో ఉన్న జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మాట్లాడుకుందాం రండి...



- నాలుగురోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన..
- ఒక్కో రోజు ఒక్కో మండలంలో...
- 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి..
- ఆయా మండలాల్లోని ప్రతి గ్రామంలో 20నిమిషాల పాటు సమావేశం...
- ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పొంగులేటి సరికొత్త పంథా..

**ఖమ్మం/తల్లాడ /ఖమ్మం రూరల్/మే 15 (అక్షరంన్యూస్) ఖమ్మం :** మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది.

**ప్రజల వద్దకే పాలన అనే రీతిలోనే..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తోంది. ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు. నేరుగా కలిసి.. వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు.

**ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాలు...**

నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో ముప్పైకి పైగా గ్రామాలున్నాయి. కాగా వాటిలో తొలి విడతలో ప్రతి మండలంలో 15 నుంచి 18 గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా కసరత్తు జరుగుతోంది. ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆ సమావేశంలోనే బాధితుల నుంచి వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చూపే ప్రయత్నం చేయనున్నారు.

## చిన్న హనుమాన్ దేవాలయంకి విద్యుత్ సరఫరాని అందించండి

**- కందుల సంధ్యారాణి**

**జ్యోతి నగర్ మే15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**
ఎన్టీపీసీ టెంపరరీ టౌన్ షిప్ లో భక్తుల ఆరాధ్య దేవాలయం అయిన చిన్న హనుమాన్ దేవాలయం లో నిరంతర విద్యుత్ సరఫరా ను అందించాలని ఎన్టీపీసీ ఈజిఎం విజయ్ కుమార్ కు రామగుండం బీజేపీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి దేవాలయ పూజారి సురేష్ శర్మ తో కలిసి వినతిపత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి ఎన్టీపీసీ అధికారులతో మాట్లాడుతూ ఈ ఆలయం అనేక సంవత్సరాలుగా భక్తులకు ప్రార్ధన, పూజలకు నెలువై ఉన్నది. అయినప్పటికీ విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల ఆలయ సిబ్బంది, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇవి క్రమేణా భక్తుల పూజలకు, హనుమాన్ దీక్షా పరులకు నిరంతర కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఆలయానికి 24గంటల విద్యుత్ సరఫరా కల్పించి ఆలయ ప్రతిష్ఠ ను కాపాడి భక్తులకు సౌకర్యం కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, బీజేపీ సీనియర్ నాయకులు తోట కుమారస్వామి, పైతరి రాజు, సుమంత్ పటేల్, మహేందర్, నవీన్ పాల్గొన్నారు.



## నిరుపేదలకు పండ్లను పంపిణీ చేసిన బనిశెట్టి విజయ వెంకటేష్ దంపతులు...



మహబూబాబాద్/కేసముద్రం/మే15/అక్షరం న్యూస్:-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం రమ నాగేశ్వరరావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం నాడు పిడిఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో నిరుపేదలకు పండ్లు మరియు జ్యూస్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ పెళ్లి రోజు వేడుకల సందర్భంగా ఎలాంటి ఆడంబరాలకు వెళ్లకుండా నిరుపేదల సమక్షంలో జరుపుకోవాలని కోరారు. తమకున్న దాంట్లో కొంత నిరుపేదలకు యాచకులకు సహాయం అందిస్తున్నామని తెలిపారు. అల్లం రమ నాగేశ్వరరావు దంపతులు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం నాగేశ్వరరావు రమ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ పృధ్వీరాజ్,పుల్లెంల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఎక్స్ ప్రెస్ రైలు ఢీ-కొని రైల్వే ఉద్యోగి మృతి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 15:** విధి నిర్వహణలో ఉన్న రైల్వే ఉద్యోగిని ప్రమాదవశాత్తు ఎక్స్ ప్రెస్ రైలు ఢీ-కొనడంతో అక్కడికక్కడేమృతి చెందిన సంఘటన రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. స్టేషన్ ఘనాపూర్ చెందిన గరిగె మధు (33) రైల్వే ట్రాక్ మెన్ గా పని చేస్తూ మండలంలోని నిడిగొండ గ్రామంలో నివాసముంటున్నాడు. విధి నిర్వహణలో ఉన్న మధును కాజీపేట వైపు వెళ్లే కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలు ప్రమాదవశాత్తు ఢీ-కొనడంతో మృతి చెందాడు. మృ తుడికి భార్య సునీత, కుమారుడు ఉన్నారు. ప్రమాదవశాత్తు మధు మృతి చెందడంతో స్టేషన్ ఘనాపూర్ తో పాటు నిడిగొండ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జీఆర్పి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాదావత్ సాకుకూ ఘనంగా నివాళులు..

**ఖమ్మం/తల్లాడ మే 15 (అక్షరంన్యూస్)ఖమ్మం :** మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఆసిఫాబాద్ ) శంకర్ నాయక్ మాతృమూర్తి బాదావత్ సాకు పెద్దకర్మ బుధవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లచ్య తండా ( గొల్ల చర్ల ) లో జరుగగా పలువురు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రు నాయక్ , నాయకులు రవీంద్ర నాయక్ , వీరన్న నాయక్ , వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భుఖ్య ఉపేంద్ర బాయి , నాయకులు జ్యోతి , చందు తదితరులు బాదావత్ సాకు పెద్ద కర్మ లో పాల్గొని , ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి , ఘనంగా నివాళులర్పించారు .




## ఎంవీఐ శంకర్ నాయక్ మాతృమూర్తికి నివాళులర్పించిన సైదులు నాయక్..

**ఖమ్మం/వైరా మే 15 (అక్షరంన్యూస్):** వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన శంకర్ నాయక్ తల్లి బాదావత్ సాకు ఇటీవల మృతి చెందారు. ఆమె దశదినకర్మ డోర్నకల్ లోని లచ్చ తండా (గొల్లచర్ల) గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, బాధావత్ సైదులు నాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. కొద్దిసేపు శంకర్ నాయక్ తో మాట్లాడి ధైర్యంగా ఉండాలని, అధైర్య పడొద్దన్నారు. నివాళులర్పించిన వారిలో పాత్రికేయులు మేడా సూర్యప్రసాద్, మేడా సంపత్ కుమార్, భాస్కరరావు, ముదిగొండ్ల మహేష్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్‌లోకి వలసల పరంపర..



- పెరుగుతున్న వలసలు.. నిరాశలో కాంగ్రెస్ కార్యకర్తలు
- నేడు అధికార పార్టీలో మళ్లీ వారే..ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడ కండువా మార్చుడే..
- కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల మనోవేదన

**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 15 (అక్షరం న్యూస్):** దతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రముఖ పాత్ర పోషించారు. మొదటి నుంచి పార్టీ బలోపేతం.. అధికారంలోకి రావడానికి కష్టపడ్డ వారు వెనక వరుసలో ఉంటున్నారు. నాడు నువ్వా.. నేనా అన్నట్టు సాగినా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఎదురొడ్డి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేశారు. నాటి అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ధైర్యంగా ముందుకు సాగారు. ప్రస్తుతం మండలంలో రాజకీయ నాయకులు ఊసరవెల్లి కంటే స్పీడుగా రంగులు మారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పనిచేసిన ఆ నాయకులే సులువుగా పార్టీ కండువా మార్చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, పార్టీ అధికారం చేపట్టిన తర్వాత తెల్ల మొహం వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పనిచేసిన ఆ కార్యకర్తలే సులువుగా పార్టీ కండువా మార్చేస్తున్నారు. ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడ పార్టీ కండువా మార్చేందుకు సంసిద్ధులు అవుతున్నారు. ఇప్పటికే కొంతమంది కండువా మార్చారు, మరి కొంతమంది మార్చడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో ఊసరవెల్లి రాజకీయాలు ఎలా నడుస్తున్నాయో చర్చలు సాగుతున్నాయి. నలుగురు కలిశారంటే ఇదే చర్చ. అధికార పార్టీ వాట్సాప్ గ్రూపులలో పార్టీలో చేరికలపై కార్యకర్తల నడుమ చర్చలు, వాదోపవాదనలు జరుగుతున్నాయి. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి చేసిన నష్టాన్ని ఇట్టే మర్చిపోతున్నారు. పార్టీలో కూడా వారిని ముందు వరుసలో నిలబడుతుండడంతో నిజమైన కార్యకర్తలు మనోవేదన చెందుతున్నారు. నాటి అధికార పార్టీలో హల్ చల్ చేసిన నాయకులు, కార్యకర్తలే.. నేటి అధికార కాంగ్రెస్ పార్టీలో కూడా హవా నడపడానికి సిద్ధం కావడంతో నిజమైన సామాన్య కార్యకర్త బిక్క మొహంతో తేలిపోతున్నారు. అంతకుముందు ఆ పార్టీకి చేసిన నష్టం వారికి గుర్తే ఉండదు. మొన్న జరిగిన అసెంబ్లీ, ఎంపీ ఎలక్షన్స్ ఒక తంతు, రాబోయే స్థానిక ఎలక్షన్లు మరో తంతు..అంటే వారికి ఇక పండగే. స్థానిక ఎలక్షన్లలో మళ్లీ అవకాశం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ గూటికి చేరేందుకు పలువురు నాయకులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో అధికార పార్టీ నాయకుల మధ్య ప్రస్తుతం ఆధిపత్య పోరు అప్పుడే మొదలైంది. ఒకరి ఎత్తులకు మరొకరు పై ఎత్తులు వేస్తూ తమ ఆధిపత్యం కోసం తహతహలాడుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్ద తమ పలుకుబడిని నిరూపించుకోవడం కోసం తమకు అనుకూలమైన ఇతర పార్టీ కార్యకర్తలను చేరదీసి ఎమ్మెల్యే వద్ద కండువాలు మార్చేస్తున్నారు. మండలంలో ప్రస్తుతం ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త మనోవేదనతో సతమతమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జెండా పట్టి కృషిచేసిన సామాన్య కార్యకర్తకు సరైన న్యాయం చేకూరాలని, దానికి అనుగుణంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్ణయాలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.



## సరదా కోసం పోయి ప్రాణాలు కోల్పోయిన యువకుడు



**ఓదెల/ పెద్దపల్లి మే 15(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన దొడ్డిపల్లి అరవిందు వయసు 19 ఎండలు మండుతున్న తరుణంలో స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్లిన అరవింద బావిలో జారిపడి ప్రాణాలు కోల్పోయాడు వెంటనే స్నేహితులు గ్రామస్తులకు తెలపడంతో హుటా హుటిన బావి దగ్గరకు వచ్చి అంకెళ్లతో యువకుడిని బయటికి తీశారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జీలకుంట గ్రామానికి చెందిన దొడ్డిపల్లి అరవింద్ వయసు 19 తను ఇంటర్ మొదటి సంవత్సరం ఓదెల ప్రభుత్వ కాలేజీలో చదువుతున్నాడని సుమారు 10 11 గంటల సమయంలో స్నేహితులతో కలిసి బావిలో ఈత కొట్టడానికి వెళ్ళాడని ప్రమాదవశాస్తూ జారిపడి బావిలో మునిగి ప్రాణాలు కోల్పోవడం జరిగిందని వెంటనే విషయం తల్లిదండ్రులకు సంబంధిత పోలీసు అధికారులకు తెలపడంతో హుటాహుటిన స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు తండ్రి దొడ్డిపల్లి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి నిన్న మొన్నటిదాకా హుషారుగా తమ కండ్ల ముందు తిరిగిన యువకుడు ఒకేసారి వికటజీవిగా పడి ఉండటం చూసి కుటుంబీకులు విలపిస్తున్న తీరు పలువురిని కలిసివేసింది తమతో సరదాగా ఈతకు వచ్చిన అరవింద్ మృత్యువాత పడడంతో తమ స్నేహితులు శోకసముద్రంలో తేలిపోయారు.

## బిఆర్ఎస్ పార్టీ నేతల నివాళులు



**ఖమ్మం/ తల్లాడ మే 15 (అక్షరం న్యూస్):** ఖమ్మం జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు అకాల మరణ వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ కమల్ రాజ్ వారు హుటా హుటిన సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ చేరుకొని వారి పార్థివ దేహాన్ని సందర్శించారు. వారి అకాల మరణం పట్ల చింతిస్తున్నట్లు తెలిపారు. మంచి నాయకుడిని కోల్పోయామని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి మరణం పట్ల రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు మృతికి సంతాపం తెలియజేసిన.. వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతరాములు**

**ఖమ్మం/వైరా మే 15 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తల్లాడ మండల తొలి ఎంపీపీ, ఖమ్మం జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేసిన నేత రాయల వెంకట శేషగిరిరావు అకాల అకాల మరణం పట్ల టిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం తెలియజేస్తుంది.ారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని. వైరా ముళ్ళపాటి సీతారాములు మున్సిపల్ వైస్ చైర్మన్ కోరుకుంటున్నారు.

**డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం..**

శేషగిరిరావు మృతి పార్టీకి తీరని లోటు.. నామఖమ్మం /తల్లాడ మే 15 (అక్షరంన్యూస్)ఖమ్మం జిల్లా బి.ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకులు, తల్లాడ మండల తొలి ఎంపీపి, ఖమ్మం జిల్లా మాజీ డీసిఎంఎస్ చైర్మన్, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేసిన రాయల వెంకట శేషగిరిరావు అకాల మరణం పట్ల ఖమ్మం ఎం.పి, బి. ఆర్. ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు నామ నాగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. గత 20 సంవత్సరాలుగా తనతో ఉన్న రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు కూడా తనతో కలిసి చేసిన ప్రయాణాన్ని నామ గుర్తు చేసుకుంటూ వారు ఎప్పుడూ రైతాంగ సమస్యల గురించే ఆలోచించే వారన్నారు. ఒక మంచి నాయకున్ని కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నియంతృత్వ,మతోన్మాదులకు చోటు లేదు...



**మహబూబాబాద్/కేసముద్రం/మే15/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి వామపక్షాల మద్దతు,ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందబోతున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని అమీనాపురం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు..ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య వాదులకు,మతోన్మాద వాదులకు మధ్య జరిగిన ఎన్నికల సమరభేరి అని అన్నారు. కమ్యూనిస్టులకు,వామపక్ష వాదులకు నిలయమైన మహబూబాబాద్ జిల్లాలో మతోన్మాద వాదులకు చోటులేదని మరోసారి ప్రజలు నిరూపించనున్నరని అన్నారు.ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమి లేదని, యువత,నిరుద్యోగులకు,రైతులకు,మహిళలకు, విద్యార్థులకు ఏం చేశారో చెప్పకుండా మతాల పేరుతో,కులాల పేరుతో దేశంలో విధ్వంస కాండ సృష్టించి ప్రజలను రెచ్చగొట్టి ఓట్లను దండుకోవాలని చూసే వారికి ఈ ఎన్నిక గుణపాఠం అవుతుందని అన్నారు.రాష్ట్ర విభజన సమయంలో హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, పారిశ్రామిక కారిడార్ హామీలను అమలు చేయకుండా కేంద్ర బిజెపి సర్కార్ మోసం చేసిందన్నారు.బిజెపి పదేళ్ల పాలనలో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేసిందని అందుకే ఈఎన్నికల్లో ప్రజలు బిజెపికి గుణపాఠం చెప్పే విధంగా తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ, నియంతృత్వాన్ని ఓడించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సిపిఐ కార్యకర్తలకు,ఓటు వేసిన సిపిఐ పార్టీ శ్రేణులకు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి,గంగాధర్ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**ఖమ్మం/ తల్లాడ మే 15 (అక్షరంన్యూస్):** స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు

అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటుచేసిన లైట్లు 24 గంటలు ఆన్ లో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం సిసి కెమెరాల

వ్యూ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఇడి తెరలను పరిశీలించి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూం ల పరిశీలనకు ఎంట్రీ పాస్ ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లకు అనుమతించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ రూం ల ఏర్పాటు



పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ, భద్రతా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, అదనపు కలెక్టర్ డి.



మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

# మట్టి దందాను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుంది

**-కమాన్పూర్ బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ.**

**పెద్దపల్లి/ కమాన్పూర్/ మే15/ అక్షరం న్యూస్:** మట్టి దందాను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇసుక, మట్టి దందాను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేస్తున్న పని ఏమిటి అని ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకుడు చేస్తున్న మట్టి మాఫియా పై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించకుండా ఎన్నికల సమయంలో తీర్మానం ఎలా ఇచ్చారని, జూలపల్లి పెద్ద చెరువులో నుండి ఇటుక బట్టీలకు మట్టిని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ మట్టి మాఫియా వ్యవహారంలో ఎవరికెంత వాటా ఉందో బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. వారి నాయకుడి అండ దండలతోనే నిబంధనలకు విరుద్ధంగా పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత శాఖ అధికారులు మట్టి తరలింపు జరుగుతున్న కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి చెరువును పరిశీలించి వాస్తవిక పరిస్థితి ఏమిటో తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్



గుర్రం లక్ష్మిమల్లు, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, తోట వీరయ్య, సుధాకర్, రాజ్ కుమార్ లు పాల్గొన్నారఅనుమతులతోనే జూలపల్లి పెద్ద చెరువులోమట్టి తవ్వకాలు.- జిల్లా మైనింగ్ ఏడి, శ్రీనివాస్.మండలంలోని జూలపల్లి పెద్ద చెరువులో అనుమతుల మేరకే మట్టి పూడిక తీత పనులు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా మైనింగ్ ఏడి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి పెద్ద చెరువులో నిబంధనలు అతిక్రమించి మట్టి తవ్వకాలు చేస్తున్నారని వచ్చిన పిర్యాదుల మేరకు ఇక్కడకు రావడం జరిగిందని, జూలపల్లి పెద్ద చెరువులో పూడిక మట్టి తరలింపు కోసం ఓ బ్రిక్స్ సంస్థ నిర్వాహకులు నిబంధనల మేరకు దరఖాస్తూ చేసుకుని అనుమతులు పొందారని వెల్లడించారు. ఇటుక బట్టి వ్యాపారి జూలపల్లి పెద్ద చెరువు నుండి మొదటి విడతగా 4 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు కోసం



అనుమతి తీసుకోవడం జరిగిందని, ఈ బ్రిక్స్ సంస్థ తరుపున మొత్తం 60 వేల క్యూబిక్ మీటర్లకు సంబంధించిన మట్టి తరలింపుకు అనుమతులు పొందారన్నారు. వీరికి జూలపల్లి పెద్ద చెరువులో మట్టి తరలింపుకు ఈ నెల 21 వరకు గడువు ఉందని ఈ చెరువులో నుండి మట్టి తరలింపు ప్రక్రియ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించారు, రాత్రి వేళల్లో మట్టి తరలింపు చేపట్టారాదనీ హెచ్చరించారు, నియమ నిబంధనలు పాటించకుంటే చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టంగా చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఇలా అనుమతులు ఇచ్చే అధికారం ఉంటుందా అని ప్రశ్నిస్తే, ఎన్నికల కోడ్ కు దీనికి సంబంధం లేదన్నారు. నిబంధనలు అతిక్రమిచకుండా పర్యవేక్షిస్థామని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వెళ్ళడించారు. ఆయన వెంట నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమా పట్టా భూమా తేల్చాల్సింది ప్రభుత్వ అధికారులే..



**- మా భూమిని రక్షించి మాకు న్యాయం చేయండి ఆనంద చారి**

**ఓదెల/పెద్దపల్లి మే 15(అక్షరం న్యూస్) :** ఓదెల మండల కేంద్రంలో ఓదెల గ్రామ శివారులో ఉన్న హౌస్ లోని మాటు కట్ట. గ్రామానికి చెందిన వెలిసోజు శంకరాచారి ఆనందాచార్యులు తండ్రి బుచ్చిరాజు పట్ట భూమిలో మాటును నిర్మించుకోవడం జరిగిందని కొంతమంది రైతులు ఆక్రమించుకొని రహదారి కోసం సదువు చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు వివరాల్లోకి వెళితే ఓదెల గ్రామ శివారులో ఉన్న హౌసుల వాణి మాటు ప్రభుత్వ భూమిలో ఉందా లేక పట్ట భూమిలో ఉందా అనే విషయాన్ని తెలిపేది ప్రభుత్వ అధికారులే అని వెంటనే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని



పలువురు కోరుతున్నారు ఈ సందర్భంగా వెలిసోజు ఆనందాచారి మీడియాతో మాట్లాడుతూ మా పట్ట భూమిలో ఉన్న మాటు కట్ట నుండి అవతలి వైపుకు కొంతమంది రైతులు మాటు కట్ట మీద ఉన్న చెట్లు ప్రోక్లైన్ సహాయం తోటి తొలగించి దారి నిర్మించుకోవడం కోసం ప్రయత్నిస్తున్నారని సర్వేనెంబర్ 1233 /2/1 పట్టాదారి అయిన వెలిసోజు శంకరాచారి ఆనందాచార్యులు అన్నారు ఆ మాటుకట్ట తీయడం సరి అయింది కాదని అది గత 60 సంవత్సరాల క్రితం మా తండ్రి బుచ్చిరాజు చారి పెదనాన్న వీరారాజు చారి మా కున్న అయిదు ఎకరాల భూమిలో నుండి వరద నీరు విపరీతంగా రావడం వలన భూమి మొత్తం కోతకు గురి అవుతుందని గత 60 సంవత్సరాల క్రితమే మా భూమిలో మా టు కట్ట పోసుకోవడం జరిగిందని అందుకోసమే ఆ మాటుకట్ట పేరు హౌస్ లోని మాటు అని పేరు వచ్చిందని దాని ద్వారా మా ఐదు ఎకరాల భూమికి సాగునీరు అందించుకోవడం కూడా సులువు అవుతుందనే ఆలోచనతో మా తండ్రి బుచ్చిరాజు చారి మా పెద్దనాన్న వీరారాజు చారి ఆనకట్ట నిర్మించడం జరిగిందని అది ఇప్పుడు కొంతమంది ప్రభుత్వ భూమి అని మాటు కట్టకు అవతలి పక్క ఉన్న రైతులు మాటు కట్టకు ఉన్న చెట్లను తొలగించి దౌర్జన్యంగా దానిపై దారి నిర్మాణం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అది మా పట్ట భూమి కనుక ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ మాటు కట్టను కాపాడి మాకు ఉన్న భూమిని కాపాడాలని కోరుతున్నారు అదేవిధంగా ఈ మాటకట్ట కబ్జా చేసుకోవడం కోసం పలువురు ప్రయత్నాలు చేస్తున్నారని వెంటనే ప్రభుత్వ అధికారులు చర్యను తీసుకొని మా భూమిని రక్షించి మాకు న్యాయం చేయాలని ఆనంద ఆచారి అధికారులు కోరారు.

## సైద్ధాంతిక లోపం..

# బిఆర్ఎస్‌కు శాపం



- అధికారం మాత్రమే లక్ష్యంగా పని తీరు,
- ఏకపక్ష నిర్ణయాల తో పెరిగిన వ్యతిరేకత.
- ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత.
- బి.ఆర్.ఎస్.స్వీయ సంస్కరణలతో పైకి లేస్తుందా? లేక ఉనికినే కోల్పోతుందా?

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),మే 15 ,అక్షరం న్యూస్:** రాజకీయ పార్టీలకు నిర్దిష్టమైన సిద్ధాంతం, నిర్దిష్టమైన లక్ష్యం కలిగి ఉంటేనే దీర్ఘకాలికంగా ప్రజల మధ్యల తమ ఉనికిని నిలబెట్టుకోగలవు. పార్టీల పుట్టుకలోనే మౌలిక నిర్మాణం ఉండటం తో పార్టీలో చేరాలన్నా,కొత్త వారిని ఆకర్షితులు చేయాలన్న ప్రధానంగా ఆ పార్టీ సిద్ధాంతాలే మూల కారణమై ఉంటాయి. ఇందుకు ఆం ఆద్మీ పార్టీ, సరికొత్త ఉదాహరణ, వారికి లక్ష్యం తో పాటు, నిర్దిష్టమైన సైద్ధాంతిక తో ప్రజల మధ్య లోకి వెళ్ళి విజయం సాధించారు, మోడీ హవా' లో తట్టుకొని నిలబడాలి అంటే మామూలు విషయం కాధు.రెండు సార్లు మోడీ ను డీ' కొట్టి అధికారం సాధించడం కేవలం లక్ష్యంతో, సైద్ధాంతికత కు ప్రాధాన్యత ఇవ్వడమే. అందుకే 'ఆం ఆద్మీ' పార్టీ ఇతర రాష్ట్రాల్లో కూడ విస్తరిస్తోంది. మన రాష్ట్రాల్లో ఎన్నో పార్టీలు జన్మించినా తమ ఉనికిని, కాపాడు కోలేక పోయాయి. తమ పార్టీ సైద్ధాంతికత పై నిలబడలేక పోయాయి.ఎంత తొందరగా వచ్చాయో అంతే తొందరగా కనుమరుగైపోయాయి. ఇందులో ప్రముఖంగా ప్రజారాజ్యం,తల్లి తెలంగాణ, ఆంధ్రలో కే.ఏ.పాల్, ప్రజాశాంతి పార్టీ, జనసేన, తో పాటు మరికొన్ని చిన్న చితకా పార్టీలు కూడ ఉన్నాయి, వీరందరి లక్ష్యం , గమ్యం, ఒక్కటే ! ముఖ్యమంత్రి పదవి స్వీకరించాలని, ఇధి ముమ్మాటికి అత్యాశే.అందుకే ప్రజలు తిరస్కరించారు.అయితే ఇలాంటి పార్టీలకు భిన్నంగా బి.ఆర్.ఎస్.వ్యవహరించింది. బి.ఆర్.ఎస్.గొప్పదనం ఏమిటంటే ఆ పార్టీ పుట్టుకలో నిర్దిష్టమైన లక్ష్యం ఉంది. ఆ లక్ష్యానికి వాళ్లు చిత్తశుద్ధితో కట్టుబడ్డారు. లక్ష్యం పట్ల వారి చిత్తశుద్ధి చూసి ఎంతోమంది ఆకర్షితులై ఆ పార్టీలో చేరారు.మేధావులు సైతం జై కొట్టారు.రాష్ట్ర సాధనతో లక్ష్యం తీరిపోయింది,ఒక ఉద్యమం కోసం పుట్టిన పార్టీ గా తెరాస'కు గుర్తింపు లభించింది. ప్రాంతీయ రాజకీయ పార్టీ గా ఎదిగిన తెరాస,మొదటి సారి రాష్ట్ర సాధన పార్టీ గా విజయం సాధించగా , రెండో సారి సరైన ప్రత్యామ్నాయ పార్టీ లేక పోవడం తో గెలుపు సొంతం చేసుకున్నారు. తెరాస అధి నాయకత్వం ఇక్కడ వాపును చూసి బలుపు అనుకున్నారు.ఇదే పార్టీ వెన్నెముక ను బలహీన పర్చింది. అప్పుడు దక్కిన అధికారంతో తెలంగాణ విముక్తి కోసం పోరాడిన ఉద్యమ కారులకు వారి వాటా పాలన యంత్రాంగం లో కల్పించకపోగా, కె.సి.ఆర్. తన కుటుంబాన్ని కేంద్ర బిందువుగా మార్చి, ప్రశ్నించే గొంతుకలు లేకుండా చేస్తూ, ఏకపక్ష నిర్ణయాలతో ఇతర పార్టీల నుంచి వచ్చే అవకాశవాదులను ప్రోత్సహించారే కానీ, పార్టీ పునాదుల్లో పని చేసిన ఉద్యమ కారులను ప్రోత్సహించలేదు. పైగా ఉద్యమం తో సంబంధం లేని వారికి పెద్దపీట వేయడం తో,అసలు సిసలైన తెలంగాణ ఉద్యమ కారులను పక్కన పెట్టి తెలంగాణ ద్రోహులను అందలం ఎక్కించారనే విమర్శలు ఉద్యమ కారులు బాహాటంగా చేస్తూనే ఉన్నారు. కేవలం ఒక్క ఓటమి తోనే పార్టీ పెకా మెడలా పడి పోతుంది.తమ అధికార సమయం లో అవకాశవాదులను ప్రోత్సహించి ,పార్టీలు మార్చే ప్రక్రియ కు ఆజ్యం పోయడం , ఇప్పుడు అదే పద్దతి తిరిగి తమ పార్టీ పై ప్రయోగించ బడుతుంటే విల విల లాడుతూ తమతో అన్యాయం జరుగుతుందని అరిచి గగ్గోలు పెడుతుంటే జనాలు నవ్వుతున్నారే కానీ కనీసం సానుభూతి కూడ చూపించడమే లేదు. తమ అధికార సమయం లో ప్రతిపక్షం లేకుండా చేయాలనే ప్రయత్నం, సమయం తో పాటు ఎదురు తిరిగి, బెడిసి కొట్టిందని చెప్పవచ్చు. సమయం మారింది,అధికారం చేజారిపోయింది, కష్ట కాలంలో వెంట నడిచిన వారిని విస్మరిస్తే జరిగేది ఏంటి ? ఇప్పుడు బి.ఆర్.ఎస్ లో జరుగుతుంది కూడ అదే.! ఈ రోజు అధికారం లేధు వచ్చిన వారు వెళ్ళి పోతున్నారు, రేపు అధికారం వస్తే వారు మళ్ళీ వస్తారు.ఇక్కడ సైద్ధాంతికత ఎక్కడుంది. ? కేవలం రాజకీయ వ్యాపారం తప్ప.! 1989 లో స్వర్గీయ ఎన్.టి.ఆర్. ఎన్నికల్లో ఓడి పోయారు. ఓటమికి కారణాలను సమీక్షించి, తప్పులు చేశాం, ప్రజలు శిక్షించారు,అందుకే ప్రజల తో క్షమాపణ కోరుతున్నామంటూ బహిరంగ ప్రకటన విడుదల చేయడంతో రాజకీయ పండితులు ఎన్.టి.ఆర్. దూర దృష్టి కు సలాం కొట్టారు.అలాంటి పరిపక్వత బి.ఆర్.ఎస్ ప్రదర్శించ లేక పోయింది, పైగా ప్రభుత్వం కూలి పోతుందని పదే పదే జ్యోతిష్యం చెబుతు త్వరలోనే తాము అధికారంలోకి వస్తామని ఆశలు చూపడం ,అవకాశవాదులకు ఆశ చూపిస్తున్నట్లుగా ఉంది. బి.ఆర్.ఎస్. కమ్యూనిస్టుల నుంచి నేర్చుకోవాలి.గెలిచినా ఒడినా,ప్రజల మధ్యే ఉంటారు.గెలుపోటముల ప్రభావం వీరి పై కనబడదు. సైద్ధాంతికంగా పార్టీ తో కలిసి నడవడం వీరి ప్రత్యేకత, పదవులు లేకున్నా,వీరి ప్రభుత్వాలు లేకున్నా కమ్యూనిస్టులు ఉనికి లో ఉన్నారంటే అది కేవలం సైద్ధాంతిక నమ్మకం మాత్రమే.ఇంటి నిర్మాణానికి పునాది ఎంత ముఖ్యమో సిద్ధాంతాలు కూడ రాజకీయ పార్టీలకు అంతే ముఖ్యం. గెలుపోటముల తో సంబంధం లేకుండా సైద్ధాంతికత ఆధారంగా పార్టీను అంటీ పెట్టుకుని ఉండే వారే అసలైన పార్టీ నాయకులు, అలాంటి వారిని గుర్తించి ఆదరిస్తే ఏ రాజకీయ పార్టీ కూడా డీలా' పడి పోదు, ఈ సూత్రాన్ని బి.ఆర్.ఎస్. పక్కన పెట్టింది,అందుకు చాలా సింపుల్ కారణం,పార్టీ పై తమ పట్టు బిగించి ఉండాలనే ఏకైక అధికార దాహం. పార్టీ లో ఎక్కడ తమ పట్టు చేజారుతుందో అనే భయం. ఆ భయంతోనే అంతర్గత ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేశారు.ఎవరూ తనకు ఎదురు తిరుగుతారో ముందే పసిగట్టి వారికి పార్టీ నుంచి వెళ్ళి పోయేలా పరిస్థితులు కల్పించడం రాజకీయ విశ్లేషకులను సైతం విస్మయపరిచింది. మంత్రులు కేవలం నామ మాత్రంగా మిగిలి పోయారు. ఎవరెవరు ఏ శాఖ కు మంత్రి గా ఉన్నారో ప్రజలకు కు తెలియదు.ఆనింటికి తానే అన్నట్లుగా పరిపాలనా కాలం సాగింది,ఈ విధానమే వ్యతిరేకత కు పునాదులు వేశాయి. ఒక ఉద్యమ పార్టీగా వెలుగు వెలిగిన తెరాస ఒక అవినీతి పార్టీ గా ప్రజలు గుర్తించి అధికారం లాగేసుకున్నారు.తన తప్పులను తెలుసుకుని బి.ఆర్.ఎస్ సంస్కరణల తో పైకి లేస్తుందా ! లేక ఉనికినే కోల్పోతుందా.! కాలమే సమాధానం చెప్పాలి.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609